ప్రజాశక్తి

శనివారం 28 జనవరి 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా





ఇటుక బట్టీలు..అక్రమాల పుట్టలు

- నిబంధనలు పాటించని వ్యాపారులు
- చోద్యం చూస్తున్న అధికారులు




ప్రజాశక్తి వత్సవాయి

ప్రభుత్వ నిబంధనలను ఇటుక బట్టీల నిర్వాహకులు తుంగలో తొక్కుతున్నారు. పెద్ద మొత్తంలో అక్రమాలకు పాల్పడుతున్నారు. వత్సవాయి మండలంలో బట్టీలను పరిశీలిస్తే ఈ విషయాలు తేటతెల్లమవుతాయి. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం నాలా చెల్లించి అనుమతి తీసుకున్న (కమర్షియల్ ల్యాండ్)లో మాత్రమే ఇటుక బట్టీలను ఏర్పాటు చేయాలి. దీనికి విరుద్ధంగా మండలంలోని చిట్యాల, లింగాల, ఇందుగుపల్లి గ్రామాల్లో వ్యవసాయ భూముల్లో ఇటుక బట్టీలు ఏర్పాటు చేశారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. షేర్ మొహమ్మద్ పేట, గంద్రాయి, వేదాద్రి, చిల్లకల్లు, వత్సవాయి, పెనుగంచిప్రోలు, రామచంద్రునిపేట తదితర గ్రామాల్లో అధిక సంఖ్యలో ఇటుక బట్టీలు ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నారు. మైనింగ్ అనుమతులు లేకుండానే ఇటుక తయారీకి బట్టీల సమీపంలోని చెరువుల్లో మట్టిని తరలించుకుపోతున్నారు. తయారీ క్రమంలో వ్యవసాయ మోటర్లతో నీటిని తోడేస్తున్నారు. వ్యవసాయానికి ఉపయోగించాల్సిన ఉచిత విద్యుత్‌ను ఇటుకల తయారీలో ఉపయోగిస్తున్నారు. కనీస తనిఖీలు నిర్వహించడం లేదు. ప్రధాన రహదారులకు సమీపంలో బట్టీలు ఏర్పాటు చేయడంతో ఇటుకలు కాల్చే సమయంలో వెలువడే పొగతో వాహనదారులు ఇబ్బందులకు గురౌతున్నారు. ఇన్ని రకాలుగా అక్రమాలకు పాల్పడుతున్నా అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు.

విద్యుత్‌శాఖ అధికారుల పర్యవేక్షణశూన్యం

ప్రభుత్వం వ్యవసాయం కోసం 24 గంటల పాటు ఉచిత విద్యుత్తును సరఫరా చేస్తోంది. బట్టీల వ్యాపారం నిర్వహించే వారు మాత్రం ఉచిత విద్యుత్తును తమ వ్యాపారానికి వాడుకుంటున్నారు. ఇటుక బట్టీలు నిర్వహించాలంటే నీరు అధికంగా అవసరం ఉంటుంది. పట్టా భూముల్లో ఉండే వ్యవసాయ బోరుబావుల నుంచి పైపులు వేసుకొని ఉచిత విద్యుత్తును వాడుకుంటున్నారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ కరువవ్వడంతో విద్యుత్‌శాఖ తీవ్రంగా నష్టపోవాల్సి వస్తోంది.



బాలోత్సవం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న గౌరవాధ్యక్షులు మల్లికార్జునరావు, రామరాజు తదితరులు

రేపు అమరావతి బాలోత్సవం

57 విద్య, సాంస్కృతిక అంశాలపై పోటీలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: అమరావతి బాలోత్సవం ఐదవ పిల్లల పండుగకు 200 పాఠశాలల నుండి 12 వేల మంది బాలబాలికలు పాల్గొంటున్నారని బాలోత్సవం గౌరవాధ్యక్షులు చలవాది మల్లికార్జునరావు, అధ్యక్షులు ఎస్.పి.రామరాజు, ప్రధాన కార్యదర్శి ఆర్.కొండలరావు తెలిపారు. శుక్రవారం బాలోత్సవం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొట్టిశ్రీరాములు ఇంజనీరింగ్ కాలేజిలో ఈ నెల 29 నుండి 31వ తేదీ వరకు బాలోత్సవం పిల్లల పండుగ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజు బాలోత్సవాన్ని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చొక్కాపు వెంకటరమణ ప్రారంభిస్తారన్నారు. ముఖ్యఅతిధులుగా ఎమ్మెల్సీ కెయస్ లక్ష్మణరావు, బాలోత్సవం వ్యవస్థాపకులు వాసిరెడ్డి రమేష్‌బాబు, పుట్టగుంట సతీష్‌కుమార్ పాల్గొంటారని తెలిపారు. 31న జరిగే బహుమతి ప్రదానోత్సవ సభలో ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, జిల్లా విద్యాశాఖాధికారి సి.వి.రేణుక, కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు పాల్గొంటారని చెప్పారు. మొత్తం 57 విద్య, సాంస్కృతిక అంశాలపై ఉదయం 10 నుండి సాయంత్రం 4 గంటల వరకు మూడు రోజుల పాటు పోటీలు జరుగుతాయని వివరించారు. ఈ సందర్భంగా 'విద్యార్థులు-సాంస్కృతిక వికాసం', 'నేటి విద్యా వ్యవస్థ', 'శాస్త్రీయ ఆలోచన', 'నిత్య జీవితంలో సైన్స్' అంశాలపై సదస్సులు జరుగుతాయని తెలిపారు. ఈ సమావేశంలో ప్రముఖ పారిశ్రామికవేత్త బాయన వెంకటరావు, అమరావతి బాలోత్సవం ఆఫీస్ బేరర్స్ పి.మురళీకష్ణ, జి.జ్యోత్స్న, యార్లగడ్డ సుబ్బారావు, గుమ్మా సాంబశివరావు, వెన్నా వల్లభరావు, ఎన్.విద్యా కన్నా, కె.వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా మహాసభలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అశోక్

ప్రతి నియోజకవర్గంలో

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

ఎస్ఎఫ్ఐ కృష్ణాజిల్లా 49వ మహాసభలో రాష్ట్ర కార్యదర్శి అశోక్

ప్రజాశక్తి-గుడివాడ: ప్రతి నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కెటిఆర్ కళాశాల ఆడిటోరియం (కామ్రేడ్ ధీరజ్ నగర్)లో ఎస్ఎఫ్ఐ 49వ కృష్ణాజిల్లా మహాసభ శుక్రవారం జరిగింది. ముందుగా జిల్లా అధ్యక్షుడు సుఖేష్ ఎస్ఎఫ్ఐ పతాకాన్ని ఆవిష్కరించారు. భగత్‌సింగ్ చిత్రపటానికి జిల్లా మాజీ కార్యదర్శి వై.నరసింహారావు, కామ్రేడ్ ధీరజ్ చిత్రపటానికి రాష్ట్ర కార్యదర్శి అశోక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా అశోక్ మాట్లాడుతూ ప్రతి మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నాడు నేడు పథకం కింద హాస్టల్లో మరమ్మతులు చేయాలని, హాస్టల్ మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. కష్ణా యూనివర్సిటీ హాస్టళ్ల నిర్మాణాన్ని వచ్చే ఏడాదిలోపు పూర్తి చేయాలన్నారు. జీవో నెంబర్ 1 ని వెంటనే రద్దు చేయాలని, అలాగే జీవో నెంబర్ 77 రద్దుచేసి పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కల్పించాలని కోరారు. జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేశ్వరరావు, (మిగతా 6లో)

నిధులు, పథకాలను సద్వినియోగం చేసుకోండి

- 'దిశ' కమిటీ సమావేశంలో ఎంపి బాలశౌరి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, నిధులపై విస్తృత చర్చ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి బాలశౌరి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులు, ప్రవేశపెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకుని జిల్లాల అభివృద్ధికి సహకరించాలని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి అధికారులకు సూచించారు. మచిలీపట్నం జిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో జిల్లా అభివద్ధి సమన్వయ పర్యవేక్షణ (దిశ) కమిటీ సమావేశం శుక్రవారం ఎంపీ బాలశౌరి అధ్యక్షతన జరిగింది. కష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాలకు సంబంధించి జరిగిన ఈ దిశా కమిటీ సమీక్ష సమావేశంలో ఆయా జిల్లాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు తీరు, నిధులుతోపాటు వివిధ అంశాలపై విస్తతంగా చర్చించారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, ప్రధాన మంత్రి కషి యోజన పథకం, గ్రామీణ స్వచ్ఛ భారత్, ప్రధాన మంత్రి సడక్ యోజన, జాతీయ ఆరోగ్య మిషన్‌తోపాటు 41 పథకాల అమలు తీరును ఛైర్మన్ సమీక్షించారు. ఈసందర్భంగా బాలశౌరి మాట్లాడుతూ ఆరు నెలలకొకసారి జరిగే ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు తప్పకుండా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలనిబ్యాంకర్లు, అధికారులకు సూచించారు. కౌలు రైతులకు, మత్యకారులకు, చిన్న వ్యాపారులకు రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకర్లు వెనుకంజలో ఉన్నారన్నారు. కష్ణాజిల్లాలో కిసాన్ క్రెడిట్ కార్డులు 51,000 లక్ష్యం కాగా, కేవలం 8,870 మందికి మాత్రమే రుణాలు ఇచ్చారని, అలాగే చిన్న మొత్తాల్లో వ్యాపారాలు చేసుకునే లబ్ధిదారులకు కనీసం రూ.50 వేల ముద్రా రుణాలు సైతం బ్యాంకులు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. కనీసం 10 శాతం కూడా రుణాలు మంజూరు చేయకపోవడం దారుణమన్నారు. వచ్చే నాలుగు నెలల్లో కనీసం 10 వేల మందికి రుణాలు ఇవ్వాలని బ్యాంకర్లకు సూచించారు. మచిలీపట్నం ప్రభుత్వాస్పత్రిలో సీటి స్కాన్ యంత్రం తరచూ మరమ్మతులకు గురవుతోందన్నారు. ఇది సక్రమంగా పనిచేసేలా పర్యవేక్షించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గీతా భాయికి సూచించారు.


గృహ లబ్ధిదారులకు అదనపు రుణాలు ఇవ్వండి ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు

జగనన్న గృహ నిర్మాణాల లక్ష్య సాధనకు బ్యాంకర్లు సహకరించాలని కృష్ణా, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్లు పి.రంజిత్ బాషా, ఎస్.డిల్లీరావు కోరారు. గహ నిర్మాణాలపై ప్రభుత్వ యూనిట్ కాస్ట్ రూ.1.80 లక్షలకు అదనంగా బ్యాంకర్లు లక్ష రూపాయలు పైబడి రుణాలు మంజూరు చేస్తే లబ్ధిదారులకు వెసులుబాటుగా ఉంటుందన్నారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ చంద్రయ్య పనితీరుపై ఎంపి బాలశౌరి అసహనం వ్యక్తం చేశారు. మచిలీపట్నంలో భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనం నిర్మాణం అంశం యూనియన్ బ్యాంక్ ముందుకు వచ్చినా కార్పొరేషన్ అనుమతులు ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ రెండెకరాల స్థలం కేటాయించినా యూనియన్ బ్యాంకు నిధుల కోసం వస్తే ఆరు నెలలుగా ఫైల్ దగ్గర పెట్టుకుని ఏంచేస్తున్నారని నిలదీశారు. కౌన్సిల్‌లో ఆమోదం పొందాల్సి (మిగతా 6లో)

నష్టపోయిన వ్యాపారులను ఆదుకుంటాం : ఉదయభాను

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు

స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి వారి దేవస్థానం వద్ద శుక్రవారం తెల్లవారుజామున ప్రమాదవ శాత్తు అగ్నికి దగ్ధమైన దుకాణాలను రాష్ట్ర ప్రభుత్వవిప్, నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెనుగంచిప్రోలు దేవస్థానంలో వ్యాపారుల దుకాణాలు దగ్ధమవడం బాధాకరమని అన్నారు. దుకాణాలు కాలిపోవడంతో వ్యాపారులకు తీవ్ర నష్టంవాటిల్లిందని, వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. షాపులు కోల్పోయిన వారికి నూతనంగా దుకాణాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. అదేవిధంగా సంవత్సరం పాటు దుకాణాలకు అద్దె లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తక్షణ సహాయకంగా నష్టపోయిన బాధితులకు రూ 10 వేలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఇంజం. కేశవరావు. ఈఓ లీలా కుమార్.గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, జెడ్పిటిసి ఉట్ల నాగమణి,రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు బత్తుల రామారావు,చెనీ కుమారి,రాష్ట్ర వైసీపీ నాయకులు వేల్పుల రవికుమార్,మండల వైసీపీపార్టీ అధ్యక్షులు ఉట్ల నాగేశ్వరావు, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నరె డ్ల.కిషోర్,బోర్డు సభ్యులు,మండల సమైక్య అధ్యక్షురాలు కాకాని పద్మ, రాష్ట్ర మై నింగ్ డై రెక్టర్. బత్తుల. రామారావు. సోమయ్య.కాటే పల్లి. రవి, అనిగండ్లపాడు సొసైటీ అధ్యక్షులు పిడికిడి. కోటేశ్వరరావు, ఆదిమూలము నరసింహరావు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.



తహశీల్దార్‌కు సన్మానం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం రాత్రి జగ్గయ్యపేట మండల తాసిల్దార్ కే నాగేశ్వరరావుకు డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి వచ్చి ఏలూరు ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొంది వెళుతన్న సందర్భంగా కే నాగేశ్వరరావు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబును విమర్శించేస్థాయి జూపూడికి లేదు

ప్రజాశక్తి-విజయవాడ : టిడిపి అధ్యక్షులు ఎన్ చంద్రబాబునాయుడును విమర్శించే అర్హత, నైతికత జూపూడి ప్రభాకర్‌కు లేదని టిడిపి సీనియర్ నాయకులు, మాజీ ఫ్లోర్‌లీడర్ కొట్టేటి హనుమంతరావు అన్నారు. కేశినేని శివనాథ్ (చిన్ని) కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వ పాలనలో దళితులపై దాడులు జరుగుతూ...తీవ్ర అన్యాయం జరుగుతుంటే జూపూడి ఎక్కడ దాక్కున్నావని ప్రశ్నించారు. రంగులు మార్చే ఊసరవెల్లిలా రోజుకో పార్టీ మారే నీవు చంద్రబాబును విమర్శించే స్థాయి లేదని అన్నారు. టిడిపి సీనియర్ నాయకులు ఎస్‌కె కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.



జగ్గయ్యపేటలో...

యువగళానికి సంఘీభావంగా పాదయాత్ర

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నారా లోకేష్ యువ గళం పేరుతో కుప్పం నుంచి చేపట్టిన పాదయాత్రకు సంఘీభావంగా జగ్గయ్యపేట పట్టణంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరామ్ సుబ్బారావు, యువ నాయకులు నెట్టెం శివరాం, శ్రీరాం ధనుంజయ చినబాబు ల ఆధ్వర్యంలో శుక్రవారం జగ్గయ్యపేట పట్టణం నుండి తిరుమలగిరి గ్రామం వరకు పాదయాత్ర చేపట్టారు. మొదటిగా బంగారపు కొట్ల సెంటర్ వద్ద గల విఘ్నేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ వద్దకు చేరుకొని ముస్లిం పెద్దలతో, క్రైస్తవ పెద్దలతో ప్రత్యేక ప్రార్థనలు చేసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి పాదయాత్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ, మండల నియోజకవర్గ, జిల్లా ,రాష్ట్ర స్థాయి నాయకులు, మహిళలు, అభిమానులు, సానుభూతిపరులు, యువకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు ప్రారంభించిన యువగళం పాదయాత్ర సజావుగా సాగాలని విజయవంతం కావాలని కోరుతూ లోకేష్‌బాబును అనుసరిస్తున్న నాయకులకు కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరుతూ కొండపల్లి పురపాలక పార్టీ ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. ఇబ్రహీంపట్నం విటిపియస్ బంకు వద్ద నున్న సిఎస్ఐ చర్చి నందు కొండపల్లి బికాలనీ వద్ద ఉన్న షాబుఖారీ దర్గా వద్ద గిరివీరేశ్వర విశ్వేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కొండపల్లి పురపాలక కౌన్సిలర్లు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నంలో...

పాస్‌పుస్తకాలు మంజూరు చేయాలని వినతి

ప్రజాశక్తి -తిరువూరు : ఎన్నో ఏళ్ల క్రితం ప్రభుత్వం తమకిచ్చిన సీలింగ్ భూములకు తమ పేర్లను రెవె న్యూ రికార్డు లలో నమోదుచేసి పట్టా దారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను అడిగిన పేదలు ఆయన సమాధానంతో అసహనం వ్య క్తం చేశారు. ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్ష ణనిధి తిరువూరు మండలంలోని ఎర్ర మాడు గ్రామంలో శుక్రవారం గడపగడ పకు కార్యమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రభుత్వ భూ ములు సాగుచేసుకుంటున్న 70 మంది దళితులు సిపిఎం నాయకులతో కలిసి తమ పేర పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయమని రెవెన్యూ అధికా రులకు విన్నవించుకున్నామని, తహశీ ల్దార్ రెవెన్యూ సిబ్బంది గ్రామానికొచ్చి విచారణ జరిపి పాస్ పుస్తకాలు మం జూరుచేస్తామని చెప్పి నెలలు గడుస్తు న్నా నేటివరకు కూడా మంజూరు చే యలేదని, మీరైనా అధికారులతో మా ట్లాడి ఇప్పించాలని ఎమ్మెల్యేకు విన్న వించుకున్నారు. ఈక్రమంలో నాకన్నీ తెలుసు, మాప్రభుత్వం వచ్చి మూడే ళ్లయింది, అన్నీమేమే ఇప్పించామని పక్కనున్న గ్రామాల పేర్లు చెప్పారు ఎమ్మెల్యే. అధికాదు సార్ ఈగ్రామంలో సాగు చేసుకుంటున్న పేదల భూము లకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇప్పించమని అడుగుతున్నారని సిపిఎం నాయకులు ఎం.ప్రభాకరరావు, సాంబారు వెంకటేశ్వర్లు, బి.జె.సుం దరరావు చెబుతుండగా నాకు అంతా తెలుసని సరైన సమాధానం చెప్పకుం డా ఎమ్మెల్యే వెళ్లిపోవడంతో పేదలు అసహనం వ్యక్తం చేశారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

సుస్థిర పాలనే లక్ష్యం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - విజయవాడ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం సుస్థిర అభివృద్ధే లక్ష్యంగా పాలన సాగిస్తోందని గన్నవరం శాసనసభ్యులు డాక్టర్. వల్లభనేని వంశీమోహన్ అన్నారు. ప్రజా సమస్యలు తెలుసు కుంటూ తక్షణమే స్పందించి పరిష్కరించే విధంగా ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్నట్లు చెప్పారు. శుక్రవారం విజయవాడ రూరల్ మండలం పి.నైనవరం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని వల్లభనేని వంశీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జడ్‌పిటిసి. సువర్ణ రాజు, ఎంపిపి. ప్రసన్న కుమారి, సర్పంచ్ సోమయ్య, వైసిపి నాయకులు దావు వెంకటేశ్వరరావు, ఈఓఆర్డీ శేషగిరిరావు పాల్గొన్నారు.

సీలింగ్ ఫ్యాన్ల బహూకరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

మండలంలోని గండ్రాయి గ్రామంలోని బుచవరంలో పీపీఎం కాల్వరీ వారి పాస్టర్ నోవహు ఆధ్వర్యంలో నిర్మించిన నూతన చర్చికి మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, వైస్సార్సీపీ నాయకుడు మాడుగుల శ్రీనివాసరావులు 7 సిలింగ్ ఫ్యాన్లను వితరణగా అందజేశారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని మూడో వార్డుకు చెందిన చింతల పుల్లయ్య అధికార వైఎస్ఆర్సిపి పార్టీని వీడి మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, యువ నాయకులు నెట్టెం శివరాం, శ్రీరాం ధనంజయ చిన్న బాబుల ఆధ్వర్యంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

కొనసాగుతున్న అన్నాక్యాంటీన్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలో శ్రీరాం రాజగోపాల్ ఆధ్వర్యంలో నిర్విరామంగా 174 రోజులుగా జగ్గయ్యపేట అన్నా క్యాంటీన్ కొనసాగుతుంది. జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలో వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు, కళాశాల విద్యార్థులు, ఆసుపత్రి, బ్యాంకులకు, కార్మికులు, దివ్యాంగులు, అభాగ్యులు, విచ్చేసే పేదలు ఆకలితో తిరిగి వెళ్లకూడదని ఆకలిగొన్న ఎంతోమంది నిరు పేదలకు శుక్రవారం అన్న క్యాంటీన్ లో 664 మంది కడుపునిండా భోజనం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని మేక వెంకటేశ్వర్లు, పద్మనాభుని కుటుంబరావు, తుమ్మల చైతన్య ఆధ్వర్యంలో ప్రారంభించారు.

ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ సమస్యలు పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కంచికచర్ల : ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ సమస్య పరిష్కారానికి కషి చేస్తానని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు అన్నారు. ఎలక్ట్రీషియన్ డే పురస్కరించుకుని శుక్రవారం స్థానిక ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనియన్ కార్యాలయం నిర్మాణానికి స్థలం కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అర్హత కల్గిన కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు యర్రంరెడ్డి రమేష్, వేములపల్లి వెంకటరత్నం, బొమ్మిశెట్టి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని డిపో సెంటర్ సామినేని విశ్వనాథం కార్మిక నగర్ నందు శుక్రవారం పట్టణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ప్రపంచానికి వెలుగును ఇచ్చిన మహనీయుడు థామస్ అల్వా ఎడిసన్ అని, ప్రపంచంలో ఎలక్ట్రీషన్ లేకుండా ఎవ్వరు కూడా ఏ పని చెయ్యలేరని, ఎలక్ట్రీషన్ పని అనేది ఎంతో గౌరవప్రదమైన వత్తి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మానేపల్లి బ్రహ్మం, కౌన్సిలర్లు పాల్గొన్నారు. ప్రజాశక్తి-నందిగామ : నందిగామ పట్టణంలోని ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం ఆవరణలో ఎలక్ట్రీషియన్స్ డే సందర్భంగా యూనియన్ పతాకాన్ని శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ఆవిష్కరించారు. ముందుగా థామస్ ఆల్వా ఎడిసన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, పి పి రంగా, కార్పొరేషన్ డైరెక్టర్ వీసం దుర్గారావు, కౌన్సిలర్లు మారం అమరయ్య, పాకాలపాటి కిరణ్, గద్దె శేషు కుమారి, యూనియన్ అధ్యక్షులు ఇంటిమాల ఆనంద్, సభ్యులు షేక్ కరీముల్లా పాల్గొన్నారు.ప్రజాశక్తి-అవనిగడ్డ : ఎలక్ట్రిషన్ డేలిలి ఎలక్ట్రికల్ బల్బు సష్టికర్త థామస్ ఆల్వా ఎడిషన్ బల్బును కనిపెట్టిన రోజును పురస్కరించుకొని గురువారం అవనిగడ్డ లోని చింత సెట్టి సెంటర్లో నియోజకవర్గ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జెండాను రాష్ట్ర కమిటీ సభ్యులు అరవ మోహన్ రావు జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు అవినాష్ మోహన్‌రావు, ప్రసాద్, బండారు వెంకటేశ్వరరావు, పరుచూరి రవి, అరవ ప్రభాకర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు



కంచికచర్లలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రావు



జగ్గయ్యపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉదయభాను

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 3
శనివారం 28 జనవరి 2023

అనీమియా నిరోధానికి చర్యలు తీసుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో అనీమియా (రక్తహీనత) బాధితులను గుర్తించి తగిన పోషకాహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. అమరావతి సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్ రెడ్డి శుక్రవారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ తో కలిసి పాల్గొన్నారు. మహిళా శిశుసంక్షేమం, ఆరోగ్యం, స్కిల్ డెవలప్‌మెంట్, స్పందన అర్జీలు, గడప గడపకూ మన ప్రభుత్వం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు తదితర అంశాలపై ఆయన కలెక్టర్లతో సమీక్షించారు. ఆయా అంశాలపై పురోగతిని కలెక్టర్ వివరించారు. జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకుంటామని ప్రధాన కార్యదర్శికి కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుల పంపిణీని పూర్తి చేయాలన్నారు. కోవిడ్ ఎక్స్ గ్రేషియాతో పాటు కోవిడ్ హెచ్ ఆర్ బిల్లులు అప్లోడ్ చేసి ప్రభుత్వానికి సమర్పించాలని డిఎంఅండ్ హెచ్ వో డా. గీతాబాయికి సూచించారు. డిఆర్‌డిఎ పిడి ప్రసాద్, డిఎల్‌డిఒ సుబ్బారావు, సిపిఒ వై.శ్రీలత, ఐసిడిఎస్ పిడి సువర్ణ, ఇండస్ట్రీస్ జయం వెంకట్రావ్, స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్


మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

శ్రీనివాసరావు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

వెంకటరాజు కుటుంబానికి న్యాయం చేయాలి

ప్రజాశక్తి-నాగాయలంక : చేపల వేట చేస్తూ సముద్రములో గల్లంతైన సైకం వెంకటరాజు కుటుంబానికి న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకారుల సేవా సంఘం ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన నాగాయలంక లో విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ నాగాయలంక మండల పరిధిలోని గుళ్ళలమొద గ్రామానికి చెందిన సైకం వెంకటరాజు మూడు సంవత్సరాల క్రితం చేపల వేట చేస్తూ ప్రమాదం శాస్తు సముద్రంలో పడి బాడి గల్లంతైనదన్నారు. సముద్రంలో పడి గల్లంతైన శవం కనిపించని సందర్భంలో రెండేళ్ల అనంతరం నామినీ చేత ఇండిమినిటి బాండ్ తీసుకుని భీమా సంస్థలు భీమా సొమ్ము చెల్లించే వారన్నారు. ప్రస్తుతం గల్లంతైన సైకం వెంకటరాజు శవం కనిపించని కారణంగా ప్రభుత్వం భీమా సొమ్ము ఇవ్వక పోవడం వలన వెంకటరాజు కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణం భీమా సొమ్ము చెల్లించాలని లకనం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మత్స్యకార సంఘాల ప్రతినిధులు రేవు సువర్ణరాజు, నాగిడి తాతారావు, వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయమూర్తికి అభినందనలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులైన గోపాల కృష్ణరావును అవనిగడ్డకు చెందిన ప్రముఖ న్యాయవాది మత్తి వెంకటేశ్వరరావు కలుసుకొని ఆశీర్వా దాలు అందించి అభినందనలు తెలిపారు. చల్లపల్లికి చెందిన గోపాలకృష్ణారావు 1990 ప్రాంతంలో అవనిగడ్డలో మత్తి వెంకటేశ్వరరావు వద్ద జూనియర్ న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించి అనంతరం న్యాయమూర్తిగా నియమితులై అంచలంచెలుగా ఎదుగుతూ నేడు హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులెయ్యారు. అవనిగడ్డ బార్ అసోసియేషన్ సభ్యునిగా న్యాయవాద వత్తి ప్రారంభించిన గోపాల కష్ణారావు హైకోర్టు అదనపు న్యాయమూర్తి కావడం దివిసీమకు గర్వకారణమని వెంకటేశ్వరరావు తెలిపారు.



క్షతగాత్రుడికి ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-పెనమలూరు : ఆటో కార్మికుడు ఖమ్మం సాంబయ్య యాక్సిడెంట్ జరిగి అనారోగ్యంతో బాధపడుతుంటే వైద్య ఖర్చుల నిమిత్తం ఆయనకు చలసాని నాగమణి ఫౌండేషన్ అండ్ అమ్మాజీ చారిట్ర బుల్ ట్రస్ట్ అధినేత చలసాని అరుణ్ ప్రసాద్ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం శుక్రవారం అందజేశారు. అలాగే నెప్పల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ పనులు చేసుకునే పేద కుటుంబానికి చెందిన తాళ్లూరి భాస్కరరావు ,కోసూరు శ్రీనివాసరావు, చావలి అశోక్ కుమార్ ల, వారి పిల్లల చదువులు నిమిత్తం ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున మొత్తం 30 వేల రూపాయలు అందజేశార. ఈ కార్యక్రమంలో ట్రస్ట్



సభ్యులు దేవి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, నెప్పల్లి ఎంపిటిసి కొలుసు గోవిందరావు, అలాగే ఆటో కార్మికులు, స్థానికులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా స్వామివారి కల్యాణం

ప్రజాశక్తి-మోపిదేవి : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మోపిదేవిలో వేంచేసి ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగ సాగుతున్నాయి. ఈ మేరకు గురువారం రాత్రి స్వామివారి కల్యాణ మును కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా వేసిన కళ్యాణ్ మండపం భక్తులను ఆ కట్టుకుంది. ప్రధానార్చకుడు బుద్ధ పవన్ కుమార్ శర్మ, వేద పండితులను సుబ్రహ్మణ్య శర్మ, కొమ్మూరి ఫణి శర్మ బాలకష్ణ మణిదీప్ తదితరులు మంత్రోచ్చరణలు మధ్య స్వామి వారి కల్యాణ అత్యంత వైభవంగా నిర్వహించారు. అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు శెట్టి మణి కెప్టెన్ లక్ష్మి, రాష్ట్ర వ్యవసాయ మండలి ఉపాధ్యక్షులు ఎం.వి.ఎస్ నాగిరెడ్డి తదితరులు కళ్యాణమును వీక్షించి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు కళ్యాణాన్ని వీక్షించేందుకు డిజిటల్ స్క్రీన్ ఏర్పాటు చేశారు. అయ్య కార్యక్రమాలను ఆలయ సహాయ కమిషనర్ ఎన్ఎస్ చక్రధరరావు పర్యవేక్షించారు.



ఆదర్శరైతు నరసింహరాజు మృతి



ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : ఆదర్శ రైతు పద్మశ్రీ గొరిపర్తి నరసింహరాజు యాదవ్ (86) శుక్రవారం కన్నుమూశారు. కష్ణాజిల్లా గూడూరు గ్రామానికి చెందిన నరసింహరాజు గూడూరు రాజుగా పేరు పొందారు. వయోభారంతో బాధపడుతూ ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల పలువురు ప్రముఖులు సంతాపం తెలియ జేశారు. సాంప్రదాయ సాగు పద్ధతులలో తక్కువ విస్తీర్ణంతో అధిక దిగుబడులు సాధించినందుకు గాను నరసింహరాజుకు 2009లో కేంద్ర ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ అవార్డును ప్రదానం చేసింది.

అధ్యాపకులకు అభినందనలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న ముగ్గురు అధ్యాపకులకు 74 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ రంజిత్ భాష చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు పొందిన వారిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి అధ్యాపకులు అభినందించారు. శుక్రవారం కళాశాల వద్ద జరిగిన కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అర్థశాస్త్రం విభాగం అధ్యాపకురాలు ఏ వీర కుమారి. వయోజన విద్యా విభాగం అధ్యాపకురాలు జి పద్మిజ. ఫిషరీస్ స్కిల్ హబ్ విభాగం అధ్యాపకులు ఆర్ ప్రశాంతులకు ప్రశంస పత్రాలు రావడంతో వారిని దుస్సాలువలు పూలదండలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జాతీయ సేవా పథకం సమన్వ యకర్త అర్థశాస్త్ర విభాగ అధ్యాపకురాలు వీరకుమారి సేవాపద కార్యక్రమాల్లో పలు విధాలుగా అనేకచోట్ల ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ కళాశాల అభివద్ధికి పాటుపడుతున్నారు. అన్నారు ఆంధ్రప్రదేశ్ స్కిల్ హబ్ జి పద్మిజ ప్రశాంత్ వివిధ కంపెనీల ద్వారా జాబ్ మేళాలు స్కిల్ హబ్ తరగతులు నిర్వహించి ఎంతోమంది నిరుద్యోగులకు ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ తరపున జాబులు ఇప్పిస్తున్నారని ప్రిన్సిపాల్ కొని ఆడారు ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.


అధ్యాపకులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, సిబ్బంది

రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-ఉయ్యూరు : రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే ప్రమాదాలకు ఆస్కారమే ఉండదని ఉయ్యూరు పట్టణ ఎస్సై ఎన్.వీరప్రసాద్ అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాలు పురస్కరించుకుని ఉయ్యూరు ఆర్టీసీ డిపోలో డ్రైవర్లకు శుక్రవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రోడ్డు నిబంధనలు, ప్రమాదాలకు కా రణాలు, నివారణపై అవగాహన కల్పించారు. బస్సులో ప్రయాణించేవారి ప్రాణాలు డ్రైవర్ చేతిలో ఉంటాయన్నది మరచిపోరాదన్నారు. సిగ్నల్స్ వద్ద స్టాప్ గీతలు దాటరా రాదన్నారు. సెల్ఫోన్ నడుపుతూ వాహనాలు నడపడం ప్రమాదాలకు కారణం కావచ్చ న్నారు. బస్సులు నడిపే సమయంలో డ్రైవర్లు పాటించ వలసిన నిబంధనలు డిపోమే మేనేజర్ కేఎస్ఆర్కే ప్రసాద్ వివరించారు.

హస్తకళలపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలోని ఎస్వీఎల్ క్రాంతి కళాశాలలో కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ పరిధిలోని విజయవాడ హస్తకళ సేవా కేంద్రం ఆధ్వర్యంలో హస్తకళలపై అవగాహన సదస్సు నిర్వహించడంతో పాటు రెండు రోజులపాటు క్రాఫ్ట్ డొమినోస్ స్టేషన్ ప్రోగ్రామ్ కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న విజయవాడ హ్యాండీక్రాఫ్ట్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్ అపర్ణ లక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని హస్తకళలపై అవగాహన కల్పించారు విద్యార్థులు హస్త కళల పట్ల అవగాహన కలిగి ఉండాలని అవి జీవితాలకు ఉపయోగపడతాయన్నారు. భవిష్యత్తులో వాటిలో నైపుణ్యం సాధించడం ద్వారా మంచి క్రియేటర్స్ కాగలుగుతారని సూచించారు. ఈ కార్యక్రమంలో హస్తకాల అభివద్ధి అధికారి ఎం సువర్చల గ్రామ సర్పంచ్ గోరుముచ్చు ఉమా, షెడ్ డైరెక్టర్ పి.డి సుధీర్ కుమార్, కరుణా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోట కరుణ కుమార్, అక్షయ డెవలపర్స్ అధినేత మాదివాడ వెంకటకష్ణ(క్రిస్టియన్) కళాశాల కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు, టి ఎస్ ఆర్ గ్రూప్ చైర్మన్ తిరుపతి శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపాల్ ఎన్వి నాగేశ్వరరావు పాల్గొన్నారు

మత్స్యకార గ్రూపులకు మధ్యమిత్ర రుణాలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : నాగాయలంక మండల పరిధిలోని 265 మత్స్యకార గ్రూపులకు రూ 6 కోట్ల మధ్యమిత్ర రుణాలు అందజేయనున్నట్లు కష్ణాజిల్లా టిడిపి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం అవనిగడ్డలోని పార్టీ కార్యాలయం వద్ద విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్య కారుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు 24 వేల మంది మత్స్యకారులకు సంవత్సరానికి పదివేల చొప్పున అందిస్తున్నా మన్నారు. అదేవిధంగా వారికి అవసరమైన మేకనైజ్డ్ బోట్లు అందజేయడంతోపాటు వారిని బలోపేతం చేయడానికి ఆక్వాకల్చర్ అభివద్ధి చేసేందుకు 11వేల చాపల చెరువులు నిర్మిం చడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మోపిదేవి, నాగాయలంక, చల్లపల్లిలలో సహకార సంఘ భవనాల నిర్మాణానికి రూ కోటి రూపాయలు చొప్పున మంజూరు చేయనున్నట్లు చెప్పారు. శనివారం నాగాయలంకలో ఏర్పాటు చేయనున్న నూతన బ్రాంచ్ శంకుస్థాపన కార్యక్రమానికి నాబార్డు చైర్మన్ కెవి షాజీ పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రమేష్ బాబు, ఎంపీపీ తుంగల సుమతి దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, నాగాయలంక మండల పార్టీ అధ్యక్షులు భోగాది శేషగిరిరావు, అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు పాల్గొన్నారు

వాటర్ బాటిళ్లు అందజేత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వెణితులమిల్లి ఎంఎ యుపీ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు కొల్లి పర పార్థసారథి నాగేశ్వరావు సహకారంతో స్టీల్ వాటర్ బాటిల్స్ అందజేశారు. తొలుత విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, పాటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మండల అధ్యక్షులు కొల్లిపర అనసూయ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గడపగడపకూ మన ప్రభుత్వం

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం నడకుదురు, రాముడుపాలెం గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అవనిగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, అవనిగడ్డ నియోజకవర్గ వైసీపీ యువనేత సింహాద్రి వికాస్ బాబు ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాల ప్రయోజనాలు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

గ్రీన్‌టెక్ ఫ్యాక్టరీని మూసివేయాలి : రైతుసంఘం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని షేర్ మహ్మద్‌పేట గ్రామ సమీపంలోని రామచంద్రుని పేట రోడ్డులో గల గ్రీన్ టెక్ ఫ్యాక్టరీ నుండి వచ్చేటటువంటి కాలుష్యం వలన సమీపంలోని షేర్ మహమ్మద్ పేట, రామచంద్రుని పేట గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురవడంతో పాటు ఫ్యాక్టరీ సమీపంలో గల భూగర్భ జలాలు సైతం కలుషితమ య్యాయి. ఇటీవల కాలంలో ఫ్యాక్టరీ సమీపంలో గల జిల్లా పరిషత్ పాఠశాలలో 5 గురు విద్యార్థులు ఫ్యాక్టరీ నుండి వచ్చేటటువంటి కాలుష్యం, దుర్వాసంతో వాంతులు చేసుకొని అస్వస్థత గురైన విషయం విధితమే. గత రెండు రోజుల క్రితం షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన గొర్రెల కాపరులు పోటు భాస్కరరావు 100 గొర్రెలు, వంకా శ్రీను 30 మేకలతో గ్రామ సమీపంలో గల గ్రీన్ టెక్ ఫ్యాక్టరీ సమీపంలో గొర్రెలు, మేకలు మేపటానికి వెళ్లారు. ఫ్యాక్టరీ సమీపంలో గల పోటు సీతారాములు కు సంబంధించిన బోరు నీళ్లను తాగటంతో కొన్ని గొర్రెలు, మేకలు పారుకోవటం, కళ్ళు తేలయటం, నిరసించి పోయాయి. దీంతో గొర్రెలు, మేకల యజమానులు డాక్టర్ ను సంప్రదించి మందులు వాడుతున్నామని తెలిపారు. అస్వస్థత గురైన గొర్రెలు, మేకలను శుక్రవారం రైతు సంఘం నాయకులు కాకనబోయిన లింగారావు పరిశీలించారు. ఈ సందర్భంగా గొర్రెల మేకల యజమానులైన భాస్కరరావు, శ్రీను, రైతు సంఘం నాయకులు కాకనబోయిన లింగారావు లు మాట్లాడుతూ గ్రామ సమీపంలో గల గ్రీన్ టెక్ ఫ్యాక్టరీ అతి ప్రమాదకరంగా తయారైందన్నారు. ఫ్యాక్టరీ నుండి వచ్చేటటువంటి కాలుష్యంతో ప్రజలు ఇబ్బందులు పట్టడమే కాకుండా ఫ్యాక్టరీ సమీపంలో గల భూగర్భ జలాలు సైతం కలుషితం అయ్యాయని అందుకు నిదర్శనం గొర్రెలు, మేకలు తాగిన నీళ్లతో అవి అస్వస్థత గురయ్యాయని కాబట్టి తక్షణమే ఫ్యాక్టరీని మూసివేయాలని కోరారు.



నీటిని తాగి అస్వస్థతకు గురైన గొర్రెలు, మేకలు



తడి, పొడి చెత్త సేకరణపై తనిఖీ

ప్రజాశక్తి కంచికచర్ల : కంచికచర్ల గ్రామ పంచాయతీ ఏరియాలో ప్రజలు తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా విభజించి పంచాయతీ సిబ్బందికి సహకరించాలని పంచాయతీ కార్యదర్శి కనగాల రవికుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన పలు ప్రాంతాలలో క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ వాహనంలో ప్రయాణించి తడి పొడి చెత్త సేకరణ విధానం తనిఖీ చేశారు. ప్రతి ప్రాంతం వెళ్లి ప్రజలను స్వయంగా పంచాయతీ సిబ్బంది ప్రతిరోజూ వచ్చి ఈ ప్రాంతంలో శుభ్రం చేసి చెత్త తీసుకు వెళుతున్నారా అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఇళ్ల మధ్యలో చెత్త ఎక్కడబడితే అక్కడ వెయ్యకుండా నిల్వచేసి పంచాయతీ సిబ్బంది వచ్చినప్పుడు అందించాలని, తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా అందించి పంచాయతీ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



వ్యవసాయ బోరు తొలగించాలని వినతి

ప్రజాశక్తి -తిరువూరు : వోల్టా చట్టం నిబంధనలను అతిక్రమించి వేయించిన వ్యవసాయ బోరును తొలగింప చేసి తన పంటకు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని చెలికాని వెంకట ప్రకాష్ అనే రైతు తహాశీల్దార్ కు వినతిపత్రం అందజే శారు. తనకు తిరువూరు రాజుపేట రెవిన్యూలోని ఆర్‌ఎస్ నెంబర్ 240లో 3.15 ఎకరాల వ్యవసాయ మెరకు భూ మి ఉందని, దానిలో బోరు నిర్మించు కుని విద్యుత్ మోటర్ ద్వారా పంట పండించుకుని జీవినం కొనసాగిస్తు న్నానని తెలిపారు. నాబోరు బావుకి అనుకుని సరిహద్దునున్న పెద్ద రైతు తుమ్మేపల్లి జగన్నాథరావు తన పొలం లో ఇటీవల బోరు వేశాడని, వేయవ ద్దని రెవెన్యూ సిబ్బంది చేత చెప్పించి నా అతను వినలేదని వెంకట ప్రకాష్ వినతిపత్రంలో పేర్కొన్నాడు. ప్రభు త్వం 2003లో జారీ చేసిన వోల్టా చట్టం ప్రకారం ఒక వ్యవసాయ భూమిలో ఉన్న బోరుకి 250 మీటర్ల లోపులో ఇతరులు బోరు వేయకూడదని చెబు తుంటే జగన్నాథరావు గుప్తా దానికి విరుద్ధంగా వ్యహరించి బోరు వేయటం వల్ల నాపంటకు బోరుబావి నీళ్లు రాకుం డా చేస్తున్నారని, వెంటనే నిబంధనల కు విరుద్ధంగా వేసిన బోరును తొలగిం పచేసి తనను ఆదుకోవాలని వెంకట ప్రకాష్ తహాశీల్దార్కు విజ్ఞప్తి చేశారు.

అగ్నిబాధిత కుటుంబానికి సాయం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల కేంద్రం దళితవాడలో పల్లెపాం కిషోర్ కి చెందిన పూరిల్లు శుక్రవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోయింది. అగ్ని ప్రమాదం గురించి తెలుసుకున్న రెడ్డిగూడెం మండల టిడిపి యువ నాయకుడు బొమ్మిన కోటేశ్వరరావు వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి బియ్యం, కూరగాయలు, నూనె, నిత్యవసర సరుకులను అందజేశారు. అలాగే టిడిపి నాయకులు చాట్ల అచ్చయ్య మాతంగి రామారావు, అయ్యంగి కోటయ్య ఆర్థిక సహాయం చేశారు. వారికి బాధిత కుటుంబ సభ్యులు కతజ్ఞతలు తెలియజేశారు.



సాయం అందిస్తున్న దృశ్యం



శ్రీ విద్యా పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ పట్టణంలోని శ్రీ విద్యా పబ్లిక్ స్కూల్ 14 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ముందుగా వార్షికోత్సవ వేడుకలకు విచ్చేసిన ఎమ్మెల్సీ డాక్టర్ అరుణ్ కుమార్‌ని స్కూలు యాజమాన్యం ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో చదువుకొని ఉన్నత స్థాయికి రావాలని, తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా చదువుల్లో రాణించాలని సూచించారు. విద్యార్థుల సాంస్కృత కార్యక్రమాలు అలరించాయి. ఎంఈఓ బాలాజీ నాయక్, ఎమ్మార్వో నరసింహారావు, పాఠశాల గౌరవ అధ్యక్షులు గా.అప్పారావు, పాఠశాల ఛైర్మన్ కందుల మల్లిఖార్జునరావు, ప్రిన్సిపాల్ జోష్న పాల్గొన్నారు.

సంతకాల సేకరణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వైసీపీ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నిక లలో ప్రకటించిన జగనన్న కాలనీ నిర్మించి ఇస్తానని ప్రభుత్వం ప్రకటించిన ప్రకటన నీటి మూటలుగా మారాయని, కేటాయించిన ఇళ్లు నిర్మించుకోవటానికి రూ. లక్షా 80 వేలు చాలవని, రూ. 5 లక్షలు కేటాయించాలని కోరుతూ పశ్చిమ నియోజకవర్గంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. సిపిఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరావు సహాయ కార్యదర్శి లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు, నగర మహిళా సమైక్య ప్రధాన కార్యదర్శి పంచదార దుర్గాంబ, నగర కార్యవర్గ సభ్యుడు, కొట్టు రమణారావు పాల్గొన్నారు.

జాబ్ మేళా ప్రారంభం

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ పట్టణంలోని కె.వి.ఆర్ కళాశాలలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ఆధ్వర్యంలో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, సి.డాప్, డిస్ట్రిక్ ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్‌ల సంయుక్త పర్యవేక్షణలో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళా ను శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్ మాట్లాడుతూ నందిగామ ప్రాంత నిరుద్యోగులు, యువతీయువకులు, విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంగా పనిచేస్తున్నామని, అందులో భాగంగానే మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయడం, అదేవిధంగా పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం లాంటి కార్యక్రమాలను చేపట్టామని చెప్పారు. రానున్న గ్రామ సచివాలయ ఉద్యోగాలకు కూడా కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని, అదేవిధంగా ఉద్యోగాలకు హాజరయ్యే నిరుద్యోగులకు సాఫ్ట్ స్కిల్ కమ్యూనికేషన్ సెంటర్ ఏర్పాటుకు కూడా ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిపి నాగేశ్వర్ రెడ్డి, ఆర్డీవో రవీంద్ర, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ ప్రతినిధులు నరేష్, కిరణ్, సువర్ణ రాజు, కెవిఆర్ కళాశాల ప్రిన్సిపల్ రాయప్ప, చైతన్య కళాశాల అధినేత అమరనేని రమేష్, నగర పంచాయతీ కౌన్సిల్ సభ్యులు- కోఆప్షన్ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



మెగా జాబ్ మేళా ప్రారంభించి మాట్లాడుతున్న అరుణ్ కుమార్

క్యాంపస్ సెలక్షన్లలో పదిమంది విద్యార్థులు ఎంపిక



ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : నిమ్రా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహించారు. బెంగుళూరుకు చెందిన కోడ్‌నెస్ట్ కంపెనీ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో కళాశాల నుండి 50 మంది నాలుగో సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ విభాగాలలో జరిగిన ఇంటర్వ్యూ లలో 10 మంది నిమ్రా విద్యార్థులు ఉద్యోగ అవకాశం పొందినట్లు కళా శాల ప్రిన్సిపల్ డాక్టర్ అక్బర్‌ఖాన్ తెలిపారు. కోడ్ నెస్ట్ కంపెనీ హెచ్‌ఆర్ మేనేజర్లు నయన్‌కుమార్ మరియు హర్షలు ఇంటర్వ్యూ నిర్వహించి ఎంపిక అయిన వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నిమ్రా విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ తమ్మినేని నారాయణమూర్తి ప్లేస్మెంట్ ఆఫీస ర్లు డాక్టర్ అబ్దుల్ బాజీ అజయ్ కంప్యూటర్స్ విభాగ అధిపతులు డాక్టర్ సయ్యద్ సైదత్ ఆలీ ఇసీఈ విభాగ అధిపతి అబ్దుల్ లతీఫ్ షరీఫ్‌లు విద్యార్థులను అభినందించారు.

'అగ్నిప్రమాద బాధితులను ఆదుకోవాలి'

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం వద్ద శుక్రవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాదితులను ఆదు కోవాలని సీపిఎం, సిపిఐ, జనసెన,టిడిపి పార్టీలు డిమాండ్ చేశాయి. శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి ఆలయ ప్రాంగణం లో దేవస్థానం వారు ఏర్పాటు చేసిన దుకాణ సముదా యంలో అగ్నిని ప్రమాద బాధితులను పరామర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదంలో నష్ట పోయిన వ్యాపారులకు 2 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, వారిని వేంటనే ఆదుకోవాలని కోరారు. మండల సీపిఎం నాయకులు దారా నాగేశ్వం రావు, బాబు, సిపిఐ. నాయకులు వల్లం కొండ. బ్రాహ్మం, జక్కులూరి. వెంకటేశ్వర్ చాట్ల లక్షయ్య, దేశం పార్టీ మండల అధ్యక్షుడు చింతల. సీతారామయ్య, సతీష్, జనసేన నాయకులు మురళి కష్ణ, పలువురు. సంఘటన స్థలం కు చేరుకున్ని కాలి బుడిదయి న షాపు లను పరిశీలించారు. బాధితులకు సానుభూతి తెలియ జేయడ మే కాకుండా ప్రభుత్వం వారికి నష్ట పరిహారం అందించి ఆదుకో వాలని. మరలా వారు తిరిగి వ్యాపారాలు చేసుకునేలా ఏర్పాట్లు చేయాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే పరామర్శించటానికి వస్తారని చెప్పటంతో ఎదురు చూస్తున్న బాధితుల్లో 82వ షాపు వారు చింతకాయల. పద్మ సృహ తప్పి పడిపోయింది. మండల వైసీపీ నాయకులు ఉట్ల. నాగేశ్వరరావు, జెడ్‌పిటీసి ఉట్ల నాగమణి, టీడీపీ నాయకులు చింతల సీతారామయ్య, కందిమళ్ళ హనుమంతు రావు, కొలిపాక బ్రహ్మం, కొత్తపల్లి సతీష్ కుమార్, సిపిఎం నాయకులు దార నాగేశ్వర రావు. పిడిమర్తి. బాబు. తురక. కొండలు కూడా పరిశీలించారు.



నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలి : టిడిపి


గుడివాడలో


హనుమాన్‌జంక్షన్‌లో


గుడ్లవల్లేరులో


నందిగామలో

గన్నవరం(హనుమాన్ జంక్షన్)

వైసీపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యపర్చేలా నారా లోకేశ్ పాదయాత్ర సాగుతోందని రాష్ట్ర తెలుగు రైతు కార్య నిర్వహణ కార్యదర్శి గుండపనేని ఉమావరప్రసాద్ అన్నారు. శుక్రవారం బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి చేపట్టిన యువగళం పాదయాత్రకు సంఘీభావంగా టిడిపి శ్రేణులు పాదయాత్ర చేపట్టారు. లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య దేవస్థానంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్, అంబేద్కర్ జగ్జజీవన విగ్రహాలకు గ్రామ పార్టీ అధ్యక్షుడు లంక సురేంద్ర బాబు మోహన బేనర్జీతో పాటు పార్టీ శ్రేణులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు లంక సురేంద్ర, గ్రామ పార్టీ కార్యదర్శి తోమంద్రు జోజి, రాష్ట్ర తెలుగు రైతు కార్య నిర్వహణ కార్యదర్శి గుండపనేని ఉమావరప్రసాద్, ఎంపీటీసీ అమృతపల్లి సూర్యానారాయణ, గ్రామ ఉపసర్పంచ్ లంక అజయ్, మచిలీపట్న పార్లమెంట్ తెలుగు యువత నాయకులు మండాది రవీంద్ర, గ్రామ ప్రముఖులు గుండపనేని వేణుగోపాల్, కలపాల నానిబాబు, నందమూరి గోపాలరావు, బుగ్గ శివ, తెలుగు యువత నాయకులు ఆలుగులా దేవానంద్, సుభానీ, నళినీకాంత్, నందమూరి ప్రేమ్ చంద్, తోమంద్రు చందు తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ :** టిడిపి జాతీయ పధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో శుక్రవారం గుడివాడ నుండి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు టిడిపి నాయకులు కుప్పం వెళ్లి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోకవరపు సునీల్, గోవాడ శివ, సయ్యద్ జబీన్, పంద్రాజు సాంబశివరావు, ముళ్ళపూడి రమేష్‌చౌదరి, షణ్ముఖు తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** కుప్పం నుంచి శుక్రవారం నాడు జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర (యువగళం) కార్యక్రమంలో తెదేపా నేతల బృందంతో కలిసి మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ పాదయాత్రకు ప్రజానీకం బ్రహ్మరథం పట్టారన్నారు. రాష్ట్రంలోని వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేన్నారు. వైసిపి పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు : తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర విజయవంతం కావాలని కోరుకుంటూ స్థానిక వేణుగోపాల స్వామి ఆలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆయనను వేదమంత్రాలతో ఆలయం లోనికి వేద పండితులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఫణి గోపాల్, మండలంలోని వివిధ దేవాలయాల అర్చకులు పాల్గొన్నారు.


నటుడు బాబీ సింహాను సత్కరిస్తున్న కుటుంబ సభ్యులు, పెద్దలు

నటుడు బాబీసింహాకు ఘన సన్మానం

ప్రజాశక్తి-మోపిదేవి

మోపిదేవి మండల పరిధిలోని కోసూరువారిపాలెం గ్రామానికి చెందిన బాబీ సింహా శుక్రవారం స్వగ్రామానికి వచ్చారు. తన బంధువులైన కోసూరు ఆనంద్ గృహానికి వచ్చారు. బాబీ సింహాను పలువురు ప్రజా ప్రతినిధులు, వైసిపి నేతలు ఘనంగా సన్మానించారు. సర్పంచ్ కోసూరు అనూష, యం.పి.టి.సి సభ్యులు సనకా వెంకటరాజేష్ బాబు, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ కోసూరు శివనాగ మల్లేశ్వరరావు, పి.ఎ.సి.యస్ ల ఛైర్ పర్సన్లు ఆది రాంబాబు, అరజా లక్ష్మీ తులసి, ఉప సర్పంచ్ కోసూరు రాధాకష్ణ, మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ మత్తి వెంకట సత్యనారాయణ లతో పాటు పెద్ద సంఖ్యలో బాబీసింహా అభిమానులు పాల్గొన్నారు.మోపిదేవి గ్రామంలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానాన్ని మెగాస్టార్ చిరంజీవి నటించిన వాల్తేరు వీరయ్య సినిమా విలన్ లింగం బాబి సింహా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. శుక్రవారం ఆలయానికి విచ్చేసిన ఆయన తొలుతా ఆయన కుమారుడికి మొక్కుబడి చెల్లించారు. కొడుకు తల వెంట్రుకలు మొక్కుబడిని మోపిదేవి స్వామివారికి చెల్లించుకున్నారు. స్వామి వారి నాగపుట్టలో పాలు పోసి మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సాయం

ప్రజాశక్తి-చల్లపల్లి

అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన వెలివోలుకు చెందిన బొల్లా శ్రీనివాసరావు కుటుంబానికి రెడ్ క్రాస్ సొసైటీ చల్లపల్లి సబ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయమందించారు. స్టీలు వంటసామాగ్రి కిట్, నాణ్యమైన టార్పాలిన్, 25 కిలోల బియ్యం తదితరాలను చల్లపల్లి తహసీల్దార్ కె.గోపాలకృష్ణ చేతులమీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ ఛైర్మన్ నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, కోశాధికారి ఎండి.ఎ.కె.జిలానీ, సభ్యులు ఆకురాతి హరిప్రసాద్, బళ్లా మదుసూధనరావు, వీఆర్వో కోటేశ్వరరావు, గ్రామస్తులు మురాల శ్రీనివాసరావు, పెనుమత్స ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.


బాధిత కుటుంబానికి సరుకులు అందజేస్తున్న రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధులు

డ్రోన్లతో పురుగుమందుల పిచికారీ

ప్రజాశక్తి -తిరువూరు


డ్రోన్లతో పురుగుమందులను పిచికారీ చేయటం ద్వారా సమయం, డబ్బు ఆదా అవుతుందని ఎంఎసి ఛైర్మన్ శీలం నాగ నర్సిరెడ్డి అన్నారు. తిరువూరు మండలం మునుకుళ్లలో మేలైన వ్యవసాయ పద్ధతులు పొలంబడి క్లస్టర్‌ను జిల్లా వ్యవసాయ అధికారి ఎం.విజయభారతి, చంద్రకళ శుక్రవారం తనిఖీ చేశారు. లింగాకర్షన బుట్టలు తప్పనిసరిగా పురుగు నిఘాకు పెట్టుకొని, శత్రు, మిత్ర పురుగుల నిష్పత్తిని బట్టి పురుగు మందులు పిచికారి చేయాలని సూచించారు. ఈసందర్భంగా కిసాన్ డ్రోన్ డెమోను ఏర్పాటుచేశారు. నాగనర్సిరెడ్డి మాట్లాడుతూ డ్రోన్ల


మాట్లాడుతున్న నాగనర్సిరెడ్డి

వల్ల పురుగుమందు స్ప్రే చేసే సమయం ఆదా అవుతుందన్నారు. పురుగు మందు వృథా అవకుండా మొక్కపైన సరిగా స్ప్రే చేయొచ్చునని వివరించారు. ప్రభుత్వం డ్రోన్ ను సబ్సిడీ పై అందించడంతో పాటు, పైలట్‌కి ఉచితం గా శిక్షణ ఇస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎడిఏ జి.కేనడి, మాస్టర్ ట్రైనర్ లు సురేష్, టిప్పు సుల్తాన్, సొసైటీ అధ్యక్షులు గోపిరెడ్డి , తిరువూరు వ్యవసాయ అధికారి పద్మ, రైతులు గ్రామ వ్యవసాయ సహాయకు లు పాల్గొన్నారు

దుస్తులు పంపిణీ


గుడివాడ : వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక నీలామహల్ రోడ్డులోని అల్లంబడిలో అసోసియేషన్ అధ్యక్షుడు నారాయణరెడ్డి చిన్న కుమారుడు నవీన్‌కుమార్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పిల్లలు, ఉపాధ్యాయులకు దుస్తులు పంపిణీచేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు నారాయణరెడ్డి, కార్యదర్శి వీరయ్య, ట్రెజరర్ లక్ష్మీనారాయణరెడ్డి, సభ్యులు శివ, కేశవ్, పరాశర్, నారాయణరావు, చంద్రశేఖరరావు, సత్తిరెడ్డి, ఉమామహేశ్వరరావు, భాస్కర్, సత్యనారాయణ, మల్లిక్, రామకృష్ణ,వీరశేఖర్, సుధాకర్, నాంచారయ్య పాల్గొన్నారు.


తహశీల్దార్‌ను సత్కరిస్తున్న రెవెన్యూ సిబ్బంది

తహశీల్దార్‌కు ఘన సన్మానం

ప్రజాశక్తి-పెదపారుపూడి

74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గురువారం మచిలీపట్నం పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్‌ల చేతుల మీదుగా ఉత్తమ తహశీల్దార్‌గా పెదపారుపూడి తహశీల్దార్ వరుకూటి నాగభూషణం పురస్కారాన్ని అందుకున్నారు. మండల రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తహశీల్దార్ వరుకూటి నాగభూషణం, ఉత్తమ పురస్కారాన్ని అందుకున్న కలపల్ల రమా రత్నాకర్‌రావును పెదపారుపూడి మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడు చాట్ల అజయ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వరుకూటి నాగభూషణం మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పనిచేస్తున్నానని చెప్పారు. ఎప్పటికప్పుడు తనకు అప్పగించిన పనులను పూర్తిచేస్తున్నానని చెప్పారు. నిరంతరం మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి రెవెన్యూపరమైన సేవలను అందిస్తున్నానని వివరించారు. తనకు సహకరిస్తున్న తోటి అధికారులు, సిబ్బంది, మండల ప్రజా ప్రతినిధులు, ప్రజలకు తహశీల్దార్ వరుకూటి నాగభూషణం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, విఆర్వోలు అమర్నాథ్, ప్రసాద్, భూపతి ఆనందరావు, దానియేలు, వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షులు జువ్వనపూడి నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, కార్యదర్శి పుసునూరి చుక్కమ్మ, ప్రేమ్, రాధా, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వైభవంగా రథోత్సవం

మోపిదేవి : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడోరోజు శుక్రవారం రాత్రి రథోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ రథోత్సవ కార్యక్రమాన్ని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు ప్రారంభించారు. ఆలయ ఏసీ చక్రధరరావు కార్యక్రమాలను పర్యవేక్షించగా వందలాది మంది భక్తులు స్వామివారి రథోత్సవంలో పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు

చల్లపల్లి ఎస్ఐ సిహెచ్ చినబాబు

ప్రజాశక్తి-చల్లపల్లి

శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకుంటానని చల్లపల్లి నూతన ఎస్ఐ సీహెచ్ చినబాబు చెప్పారు. ఆయన



ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. శాంతిభద్రతలకు విఘాతం కల్గించే వారిని ఏమాత్రం ఉపేక్షించేది లేదన్నారు. నేరాల ని య ం ం (త ణ క ం కృషిచేస్తున్నామన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో నిరంతరం శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తానని వివరించారు. ఏఎస్ఐలు లక్ష్మణరాజు, విక్రం ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుళ్లు, సిబ్బంది ఎస్ఐ చినబాబును అభినందించారు.

దుర్గమ్మను దర్శించుకున్న రావత్

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మను దర్శించుకునేందుకు రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ శుక్రవారం ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.



రాష్ట్ర భవిష్యత్తు కోసమే యువగళం : గద్దె

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: రాష్ట్ర భవిష్యత్తు కోసమే నారా లోకేష్ యువగళం పేరుతో పాదయాత్రను చేపట్టారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. శుక్రవారం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 6వ డివిజన్లో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హజరై అక్కడి నివాసితుల ఇళ్ళకు వెళ్ళి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొబైల్ అన్న క్యాంటీన్లో గద్దె రామమోహన్ అన్నదానం చేశారు. ఇటీవల యాక్సిడెంటు గురైన అడపా శ్రీను అనే పార్టీ కార్యకర్తకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేల రూపాయాలను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందన్నారు. అలాంటి యువత జగన్మోహన్రెడ్డి హయాంలో నిర్వీర్యం అవుతోందన్నారు. జగన్ అనుసరిస్తున్న విధానాల వల్ల కల్తీ మద్యం, గంజాయికి యువత అలవాటు పడుతున్నారన్నారు. పదో తరగతి విద్యార్థి చేతిలో కూడా గంజాయి ప్యాకెట్ కనిపిస్తోందన్నారు. యువతతో పాటుగా వారి తల్లిదండ్రులను కూడా చైతన్య పరచడానికి నారా లోకేష్ ఈ యువగళం కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో పొనుగుమాటి మోహనరావు, అమిర్నేని కరుణకుమారి, పఠాన్ మధార్బీ, మొకర గురునాథం, సప్పా శ్రీను, ఎం.సుబ్బారావు, వి.రాజు, మొకర సోమినాయుడు, సీరా ప్రసాద్, వి.దుర్గారావు, కోండ్రు రాంబాబు, పడాల వాసు తదితరులు పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.సుఖేష్, పి.పవన్ కుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్‌సిపి రెడ్డి, ఎస్ఎఫ్ఐ గుడివాడ డివిజన్ కార్యదర్శి ఎస్.సమరం, జిల్లా కమిటీ సభ్యులు పవన్, కళ్యాణ్, ఐద్వా జిల్లా కార్యదర్శి జ్యోతి, ఐద్వా నాయకులు రజిని పాల్గొన్నారు. మహాసభకు జిల్లా నలుమూలల నుండి ప్రతినిధులు హాజరయ్యారు.

నిధులు, పథకాలను సద్వినియోగం చేసుకోండి

ఉందన్న కమిషనర్ సమాధానంతో ఆయన మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు నెలలుగా కౌన్సిల్ సమావేశం జరగలేదా, ఎన్ని బిల్లులు పెట్టి మంజూరు చేసుకున్నారని ప్రశ్నించారు. ఈనెలాఖరులో జరిగే కౌన్సిల్ సమావేశంలో పెడతామని కమిషనర్ వివరించారు. లేదంటే బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న కమిషనరుపై చర్యలు తీసుకోవాలని ఎంపి కలెక్టరుకు ఎంపి సూచించారు.

అధికారుల గైర్హాజరుపై అసహనం

ఆరు నెలలకు ఒకసారి జరిగే జిల్లా అభివద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశానికి మూడు జిల్లాల కలెక్టర్లు హాజరు కావాలని సూచించినా ఏలూరు జిల్లా కలెక్టర్, నేషనల్ హైవే పీడీ ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా గైర్హాజరు కావడంపై ఎంపి అసహనం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, నందిగామ ఎంఎల్ఎ డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు, ముడా చైర్మన్ బొర్రా దుర్గా నాగ భవాని విఠల్, ఏలూరు జిల్లా సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, యూనియన్ బ్యాంక్ జిఎం ఎస్.నవనీత్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజీఎం కె.రంగరాజన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పెనుమత్స వర్మ కుటుంబసభ్యులకు పరామర్శ



ఆర్థిక సహాయం అందజేస్తున్న టిడిపి నాయకులు బుద్దా వెంకన్న

ప్రజాశక్తి-భవానీపురం: ఇటీవల అకాల మరణం చెందిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పెనుమత్స వర్మ చిత్రపటానికి ఎంపీ కేశినేని నాని పూలమాల వేసి నివాళులర్పించారు. శుక్రవారం భవానీపురంలోని వర్మ నివాసంలో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. వర్మ కుటుంబానికి తాను అండగా ఉంటానని కేశినేని నాని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు యేదుపాటి వెంకట రమణి, మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య, టిడిపి సీనియర్ నాయకులు సారేపల్లి రాధాకష్ణ, పెందుర్తి, ఎంఎస్ బేగ్, పీ.చిన్న సుబ్బయ్య, నెలకుర్తి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

బుద్దా వెంకన్న రూ.50 వేలు ఆర్థిక సాయం

పెనుమత్స వర్మ కుటుంబసభ్యులను టిడిపి మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న, మైనార్టీ నాయకులు నాగుల్ మీరా శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వర్మ కుటుంబ సభ్యులకు రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు కాండ్రేగుల రవీంద్ర, మాజీ కార్పొరేటర్ పత్తి నాగేశ్వరావు, పెద్ది సతీష్, పెద్ది శ్రీను, యు.వి.శివాజీ, శ్యామ్, దాసరి రవి, ప్రసన్న లక్ష్మి వల్లభనేని, మువ్వా విజయ, తుపాకుల రమణమ్మ, బి రామారావు, పి. నాగభూషణం, డి . మహేశ్వరరావు, గుర్రం కొండ, కామ దేవరాజు, నాగోతి రామారావు తదితరులు పాల్గొన్నారు.



పేదలకు అన్నదానం

ప్రజాశక్తి-భవానీపురం: పప్పుల మార్కెట్ వద్ద తెలుగుదేం నాయకుల ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం జరిగింది. టిడిపి నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని), బుద్ధా వెంకన్న, నాగుల్ మీరా ఆధ్వర్యంలో కేశినేని ఫౌండేషన్ వారిచే నడపబడుతున్న మొబైల్ అన్న క్యాంటీన్ 80వ రోజు 42వ డివిజన్ పప్పుల మార్కెట్ వద్ద టీడీపీ యువ నాయకులు కాండ్రేగుల రవీంద్ర చేతుల మీద అన్న క్యాంటీన్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొట్టి ఈశ్వర్, గుజ్జుల వెంకటరెడ్డి, గుజ్జుల రవి, మాజీ కార్పోరేటర్ పత్తి నాగేశ్వరావు, పెద్ది సతీష్ శ్యామ్, ప్రసన్న లక్ష్మి వల్లభనేని, మువ్వా విజయశ్రీ, దవులూరు బాబురావు, ఈగల సాంబ, పట్నాల రమణ తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో బాలుడు మృతి

ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్: దావు బుచ్చయ్య కాలనీ విజయవాడ మధుర నగర్‌కు చెందిన దామర్ల బాబురావు, రేవతిలకు ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడు దామర్ల గురుచరణ్ (6) చైతన్య టెక్నో స్కూల్ నందు ఒకటో తరగతి చదువుతున్నాడు. ఈనెల 7వ తారీకు సాయంత్రం ఆరు గంటల సమయంలో గురుచరణ్ ఆడుకుంటూ ఉన్న సమయంలో తల్లి బయట చెత్త పడవేయడానికి వెళ్లింది. ఆ సమయంలో గురుచరణ్ చేతిలో ఉన్న స్టీల్ బూజు కర్ర పక్కనే ఉన్న విద్యుత్ వైర్‌కు తగిలి షాక్ కొట్టింది. తల్లిదండ్రులు ఓ ప్రైవేట హాస్పిటల్‌లో చేర్చగా అక్కడ చికిత్స పొందుతూ 26వ తేదీ మృతిచెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

61వ డివిజన్లో 'ఇదేం ఖర్మ'

ప్రజాశక్తి-అజిత్ సింగ్‌నగర్: 61వ డివిజన్‌లోని శాంతినగరలో ఎన్టీఆర్ బొమ్మ సెంటర్ ఏరియాలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ శ్రీనివాసరావు, దాసరి దుర్గారావు, అమ్మారావు, దాసరి ఉదయశ్రీ, శివకుమారి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ఆంధ్రప్రదేశ్ గాంధీ స్మారకనిధి ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలోని విద్యార్థులకు గాంధిజి, దేశభక్తిపై చిత్రలేఖనం, పాటల పోటీలు స్థానిక వాసవ్య మహిళా మండలిలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి వై.రామచంద్రరావు మాట్లాడుతూ గాంధీగారి జీవితం ఎన్నో పాఠాలను నేర్పుంతుందన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి గాంధీజీ 74వ వర్ధంతి సందర్భంగా సిద్ధార్థ ఆడిటోరియంలో జనవరి 30వ తేదీన జరగబోయే కార్యక్రమంలో ప్రశంసా పత్రాలతో పాటు నగదు బహుమతులను అందజేస్తామని తెలిపారు.కన్వీనర్ జి.రశ్మి మాట్లాడుతూ డ్రాయింగ్‌లో జూనియర్స్, సీనియర్స్, పాటల పోటీల్లో గ్రూప్ సాంగ్స్, సోలో, సీనియర్, జూనియర్‌గా చేసి పోటీలను నిర్వహించామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ రావి శారద తదితరులు పాల్గొన్నారు.



ఆర్‌డిఓకు సన్మానం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ ఆర్‌డిఓ రవీంద్రరావును సబ్ డివిజనల్ అధికారులు శుక్రవారం కలిసి అభినందించారు. 74వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారిగా జిల్లా కలెక్టర్ చేతుల మీదగా అవార్డు అందుకున్న ఆర్‌డిఓ రవీంద్రరావుకు నందిగామ డివిజన్ తహసీల్దార్లు, డివిజన్ సిబ్బంది అభినందనలు తెలిపి సన్మానం చేశారు.

ఇన్నోవా క్రిస్టా బుకింగ్స్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: టయోట ఇన్నోవా క్రిస్టా బుకింగ్స్ ప్రారంబించినట్లు టయోటా కిర్లోస్కర్ మోటార్స్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ అదుల్ సూద్ ఒక ప్రకటనలో తెలిపారు. 2005లో ఇన్నోవా పరిచయం చేసిన నాటి నుండి ఎంతో మంది ఆదరణ పొందిందని తెలిపారు. అప్పటి నుండి ఎప్పటికపుడు కోద్దిపాటు మార్పులు చేస్తూ నూతన కార్లను ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ఇన్నోవా క్రిస్టా అత్యాధునిక ఫీచర్లతో రూపొందించినట్లు తెలియచేశారు. డీజిల్ పవర్ కోరుకునే వారి కోసం ప్రత్యేకంగా రూపొందించినట్లు తెలిపారు. వివరాలకు సమీపంలోని టయోటా డీలర్ నందు సంప్రదించవచ్చని తెలిపారు.

IN THE HONBLE HIGH COURT OF ANDHRA PRADESH AT AMARAVATI
Tr.Crl.P.No.84 of 2022

Between:
Sajja Srinivasa Rao, A.R.H.C, 1380, S/o Venkata Swamy, Hindu, Aged about 60 Years, R/o, D.No. 74-14-65, T.F-4, Friends Residency, Mega Township, New RTC Colony, Patamata, Vijayawada, NTR District. **... Petitioner / Accused**
And
1. Malla Satyanarayana and another ... Respondents / Complainant
...1st Repondent / Complaianant:
1. Malla Satyanarayana, S/o, Late Gangaiah, Aged about 62 Years, Properties & Cultivation, Pedana Mandal, Krishna District,

AS per the orders of the Honble High Court of Andhra Pradesh at Amaravati take notice that the above mentioned person who were eited as 1st Respondent/ Complainant in the above petition i.e., Tr.Crl.P.No. 84 of 2022 is required to appear before the Honble Court either in person or through your advocate on 04-02-2023 at 10.30 A.M., failing the Honble court would continue with the proceedings.

Annapareddy Syam Sundar Reddy,
Adocate for Petitioner,
Gandhinagar, Vijayawaad-3.

మహారాజశ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ..నందిగామ
O.S.No.67/2022

Between :-
గర్మిడి సత్యవతి, భర్త కొండలరావు,59 సం, నెహ్రూనగర్, నందిగామ మండలం ...Plaintiff
and
1. బవిరిశెట్టి వెంకట్రావమ్మ, భర్త వెంకట గురునాథం,
2. బవిరిశెట్టి వెంకట పద్మ ప్రియాంక, తండ్రి వెంకట గురునాథం,
3. బవిరిశెట్టి పూజ పద్మిని, తండ్రి వెంకట గురునాథం,
all the above defendants 1 to 3 are R/o, Nehrunagar, opp.sri venkateswara swamy temple road opposite, Nandigama (T) (M) ...Defendants.

పై తెలిపిన వాది పై తెలిపిన వారిలో 1వ ప్రతివాదికి భర్త , 2,3 ప్రతివాదులకు తండ్రి గారు అయిన భవిరిశెట్టి వెంకట గురునాథం గారు చేసిన ప్రాంశరీ నోట్లు బాకీల వసూలు నిమిత్తం పై తెలిపిన 1 నుండి 3 ప్రతివాదులు అయిన మీపై ఎస్టేట్ ఆఫ్ డిసీజడ్ క్రింద ప్రాంశరీ నోటు దావా దాఖలు చేసి యున్నారు. సదరు దావా నందు శ్రీ కోర్టు వారు కోర్టు ద్వారా మరియు పోస్టల్ ద్వారా ఎన్ని పర్యాయములు సమన్లు పంపిననూ మీరు పై అడ్రస్ నందు ఉండి కూడా ఉద్దేశ్యపూర్వకంగా సమన్లు తీసుకోవటం లేదు. కావున కోర్టు వారు సదరు విషయమును పేపరు ప్రకటన ద్వారా తెలియపర్చుమని I.A.No.217/2022 రుగా ఉత్తర్వులు ఇచ్చినారు. సదరు పై నంబరు దావా వాయిదా 07.02.2023కి వేసి యున్నారు. సదరు వాయిదా రోజున పై తెలిపిన మీరందరు మీ రు స్వయంగా కాని, మీ న్యాయవాది ద్వారా కాని కోర్టులో ఉదయం గం.10.30.ని.లకు పై కోర్టులో హాజరై సమాధానం ఉన్నచో తెలియజేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేదీ : 7.02.2023.
(బై కోర్టు వారి ఉత్తర్వులతో)

ఇట్లు
ఇ.రంగారావు,
ఎం.ప్రసాద్, ఎ.విజయభాస్కర్,
న్యాయవాదులు నందిగామ.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ...నందిగామ
E.P.No.1/2022
In O.S.No.118/2013

Between:-
మల్లెల ఆదినారాయణ ... DHR/Plaintiff
and
1.బడే భాస్కరరావు, 2.బడే చంద్రశేఖర్, తండ్రి భాస్కరరావు, షేర్‌మహమ్మద్‌పేట గ్రామం, జగ్గయ్యపేటం మండలం ...JDR's/Defendant's

పై నెంబరు ఇ.పి.లోని డిక్రీ హోల్డర్ అయిన కోట కృష్ణకు జడ్జిమెంటు డెటారు నెం.1,2 అయిన మీరు తనఖా రిజిష్టరు (డాక్యుమెంటు నెం.71/2007) చేసి యున్నారు. సదరు షెడ్యూలు భూమిని గౌరవనీయులైన పై కోర్టులో ఆర్డరు 21 రూల్ నంబరు 66 ద్వారా పబ్లిక్ ఆక్షన్ వేయు నిమిత్తం డిక్రీహోల్డరు అయిన ఎం.ఆదినారాయణ ఇ.పి.పిటీషన్ దాఖలు చేసి యున్నారు. జడ్జిమెంటు డెటారు నెం.2 అయిన మీకు సదరు నోటిసును పై కోర్టు వారు కోర్టు, పోస్టల్ ద్వారా పంపియున్నను, మీరు పై అడ్రస్‌లో ఉండి కూడా ఉద్దేశ్యపూర్వకముగా తీసుకోనటం లేదు. కావున శ్రీ కోర్టు వారు జడ్జిమెంటు డేటారు నెం.2 అయిన మీకు సదరు విషయమును పేపరు ప్రకటన ద్వారా తెలియపర్చుమని ఉత్తర్వులు ఇచ్చినారు. పిటీషన్ వాయిదా ది.31-01-2023కు వేసినారు. సదరు వాయిదా రోజున జడ్సిమెంటు డేటారు నెం.2 అయిన మీరు స్వయంగా కాని మీ వకీలు ద్వారా గాని ది.31.1.2023న ఉదయం గం.10.30ని.లకు పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు మనవి చేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయటమైనది.
శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో..
వాయిదా తేదీ : 31.1.2023. **ఇట్లు**

ఇ.వి.జగన్నాధరావు, ఇ.రంగారావు,
జి.లక్ష్మీనారాయణ, ఎ.విజయభాస్కర్,
న్యాయవాదులు, నందిగామ.

మచిలీపట్నం ఎస్ఐగా రమేష్‌బాబు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

మచిలీపట్నం పోలీసు స్టేషన్ హౌస్



ఆఫీసర్ (ఎస్ఐ)గా డి.రమేష్ బాబును నియమిస్తూ జిల్లా ఎస్పీ పి.జాషువా ఉత్తర్వులు జారీ చేశారు. కాకినాడ జిల్లా కరప పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఆయన ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం రాత్రి మచిలీపట్నం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతల స్వీకరించిన అనంతరం ఎస్పీను మర్యాదపూర్వకంగా రమేష్ బాబు కలిశారు.

ప్రతిష్టా మహోత్సవాలకు ఏర్పాట్లు : మాదు

ప్రజాశక్తి - మొవ్వ

మొవ్వ మండల పరిధిలోని పెదపూడి గ్రామంలో పునర్నిర్మాణం చేసిన శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయని ఆలయ కమిటీ ప్రతినిధి మాదు వెంకట శివకోటేశ్వరరావు తెలిపారు. వేద పండితులు గుండేపూడి నాగరాజశేఖర శర్మ బ్రహ్మత్వమున నూతనంగా నిర్మించిన ఆలయంలో మూలవిరాట్ లతో పాటు గణపతి ,చంద్రమ్మ అమ్మవారి విగ్రహ,ధ్వజ ,యంత్ర, స్థిర ప్రతిష్టా మహోత్సవ వేడుకల్లో భాగంగా హోమశాలను నిర్మిస్తున్నారని తెలిపారు.

లీజుకు బస్టాండ్‌లోని ఖాళీ స్థలాలు

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ ఆర్టీసీ డిపో పరిధిలోని బస్టాండ్లలోని ఖాళీ స్థలాలను 15 సంవత్సరాల పాటు టెండర్ పద్ధతి ద్వారా లీజుకి ఇచ్చేందుకు శనివారం మధ్యాహ్నం 3 గంటలకు చల్లపల్లి బస్టాండ్‌లో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ కె.హనుమంతరావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏదైనా వ్యాపారం చేసుకునేందుకు నిర్వహించుకునేందుకు స్థలాలు లీజుకి ఇచ్చేందుకు నిర్ణయించామని పేర్కొన్నారు. చల్లపల్లి, మోపిదేవి, కూచిపూడి బస్టాండ్‌లోని ఖాళీ స్థలాలను టెండర్ల ద్వారా లీజుకిచ్చేందుకు నిర్ణయించామని వివరించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, వ్యాపారస్తులు ఈ సదస్సులో పాల్గొనాలని కోరారు

పేకాట శిబిరంపై మెరుపు దాడి

ప్రజాశక్తి-బంటుమిల్లి

కృష్ణాజిల్లా ఎస్పి పి.జాషువా ఆదేశాల మేరకు డిఎస్పి మాసుంభాష, బందరు రూరల్ సిఐ వీరయ్య గౌడ్ సూచనల మేరకు బంటుమిల్లి ఎస్ఐ ఎ.పైడిబాబుకు అందిన సమాచారంతో పోలీసు సిబ్బందితో కలిసి బంటుమిల్లి మండలం మలపరాజుగూడెం గ్రామంలో పేకాట శిబిరంపై మెరుపు దాడిచేశారు. పేకాడుతున్న ఏడుగురు



పేకాటరాయుళ్లను అరెస్ట్‌చేసిన పోలీసులు

వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుంచి రూ.7110 స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ పైడిబాబుతెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పేకాట నిర్వహించే వారు ఎంతటివారైనా వదిలిపెట్టేది లేదన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

హస్తకళలతో ఆర్థిక సమృద్ధి : సువర్చల

ప్రజాశక్తి-కోడూరు

చేతివృత్తిగా ఉన్న హస్తకళలను నేర్చుకోవటం ద్వారా ఆర్థిక సమృద్ధి సాధించొచ్చునని కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ విజయవాడ హస్త కళా సేవా కేంద్రం అభివృద్ధి అధికారిణి సువర్చల అన్నారు. కోడూరులోని శ్రీ కోట రాఘవయ్య కళాశాలలో కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ విజయవాడ కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం క్రాఫ్ట్ డెమోషన్ ప్రోగ్రాంను ఆమె ప్రారంభించి మాట్లాడారు. సువ్వరల మాట్లాడుతూ హస్తకళల్లో శిక్షణ పొందటం ద్వారా మరింత నైపుణ్యాన్ని పెంపొందించుకుని ఉత్పత్తులు తయారుచేయటం ద్వారా ఆర్థికంగా మరింత బలోపేతం కావటానికి దోహదపడుతుందన్నారు.



మాట్లాడుతున్న కోట కరుణకుమార్

డైరెక్టర్ పి.డి సుధీర్ కుమార్, టిఎస్ఆర్ గ్రూప్ అధినేత తిరుపతి శ్రీనివాసరావు, అక్షయ దెవలపర్స్ స్వచ్ఛంద సంస్థ అధినేత మాదివాడ వెంకటకృష్ణ (క్రిష్టియన్), కోడూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ వెన్న షైనీ, కోడూరు జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ మాట్లాడారు. కళాశాల విద్యార్థినిలకు, మహిళలకు భారతీయ హస్తకళాలపై అవగాహన కల్పించి, భారతీయ సంస్కృతి గురించి వివరించారు. హస్త కళా స్టాల్స్ ఏర్పాటు చేసి హస్తకళాకారులతో మహిళలు, కళాశాల విద్యార్థులకు లైవ్ డెమోన్‌స్ట్రేషన్ కల్పించారు. కరుణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోట కరుణకుమార్ మాట్లాడుతూ కోట డిగ్రీ రాఘవయ్య కళాశాలలో శుక్ర, శనివారం రెండు రోజులపాటు ఈ పోగ్రాం జరుగుతుందన్నారు. శిక్షణలో పాల్గొన్న వారికి కేంద్ర ప్రభుత్వ వారు జారీ చేసిన సర్టిఫికెట్ అందజేస్తామన్నారు. అనంతరం ముఖ్య అతిథులకు కరుణ చారిటబుల్ ట్రస్ట్ తరపున ఆత్మీయ సత్కారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోట రాఘవయ్య విద్యాసంస్థల గౌరవ సలహాదారులు కోట వెంకట సుబ్బారావు, వార్డు మెంబర్ వెన్న ప్రసాద్, శ్రీ కోట రాఘవయ్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బదే కరుణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎలక్ట్రీషియన్స్‌డే వేడుకలు



హనుమాన్ జంక్షన్‌లో

ప్రజాశక్తి-గన్నవరం(హనుమాన్ జంక్షన్)

విద్యుత్ బల్బు కనిపెట్టిన థామస్ ఆల్వా ఎడిసన్ పుట్టినరోజు సందర్భంగా ప్రపంచ ఎలక్ట్రీషియన్స్ డే సందర్భంగా స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో హనుమాన్ ప్రయివేట్ ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జెండాను యూనియన్ అధ్యక్షులు శ్రీపతి శ్రీను ఎగురవేశారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు నల్లి ఆంజనేయులు మాట్లాడుతూ థామస్ అల్వా ఎడిసన్ బల్బును కనిపెట్టక ముందు ప్రపంచమంతా చీకటిగా ఉండేదన్నారు. మానవ శ్రమపై ఆధారపడి ఆ తర్వాత యంత్రాలు వచ్చి ఉత్పత్తిలో పెరిగి అభివృద్ధికి ఉపయోగపడిందన్నారు. ఈ వృత్తిలో ఉండే కార్మికులకు సంబంధించిన సంక్షేమ బోర్డు నిధులను రాష్ట్రప్రభుత్వం మళ్లించి వాడుకుందన్నారు. డబ్బులు వాడుకొని కార్మికుల నష్ట పరిహారాలు ఇవ్వకపోవడంతో వారి కుటుంబాలు వీధిన పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రయివేటు ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మద్దాల రామకృష్ణ, ఎ.రాము, ఎస్‌కె హుస్సేన్, రాము, రామచంద్రరావు, ప్రకాశం, కోటయ్య పాల్గొన్నారు. **గుడివాడ :** ది గుడివాడ తాలూకా ప్రయివేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రీషియన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఎన్‌జివో హోమ్‌లో ఎలక్ట్రీషియన్ డేను నిర్వహించారు. ఎన్ఆర్‌ఐ వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత వెనిగండ్ల రాము పాల్గొన్ని మాట్లాడుతూ ఏ రంగంలోనైనా కలిసి కట్టుగా ఉంటేనే హక్కులు సాధించుకోగలమన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గుడివాడలో

డ్రైనేజీ ఆక్రమించి ఇంటి నిర్మాణం

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలం దావాజీగూడెం రమణమ్మ చెరువులో డ్రైనేజీ ఆక్రమించి ఇల్లు కడుతున్నా పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల స్థానికులు నిరసన వ్యక్తంచేస్తున్నారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించడమే కాకుండా అందులో పక్కా ఇల్లు నిర్మాణం చేసేస్తున్నారు. అదేమని అడిగే అధికారి లేరు. పంచాయితీ, రెవెన్యూ అధికారులు దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానికులు అంటున్నారు. వర్షం పడితే రమణమ్మ చెరువు అంతా మునిగిపోతుంది. డ్రైనేజీ పూడ్చి వేసి ఇల్లు కట్టేస్తే నీరు ఎక్కడికి పోతుందని ప్రశ్నిస్తున్నారు. కొంతమంది వ్యక్తులు కావాలని ఈ విధంగా చేస్తున్నారని నివాశితులు తెలిపారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు రంగంలోకి దిగి డ్రైనేజీ పూడ్చి వేసి నిర్మాణం చేస్తున్న సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



నిర్మిస్తున్న అక్రమ కట్టడం ఇదే...

ప్రమాదాలు జరగకుండా చూడాలి

ప్రజాశక్తి-గన్నవరం

రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతిఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని ఎంవిఐ కె.వెంకటేశ్వరరావు అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం గన్నవరం ఆర్టీసీ డిపోలో ఏర్పాటు చేసిన సభకు డిపో మేనేజర్ పి.శివాజి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడారు. డ్రైవర్లు ప్రశాంతమైన మనస్సు, ఏకాగ్రతతో డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలు



మాట్లాడుతున్న ఎంవిఐ కె.వెంకటేశ్వరరావు

జరగబోవన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించొచ్చునన్నారు. అతి తక్కువ ప్రమాదాల రేటు కలిగివున్న డిపో డ్రైవర్లకు అభినందనలు తెలిపారు. గన్నవరం ఎస్ఐ పి.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. బస్సులను స్టేజీల్లో పక్కకు తీసి ఆపాలన్నారు. అవకాశం లేనిచోట ఓవర్ టేక్ చేయరాదన్నారు. వెనుక వచ్చే వాహనాల కదలికలను గమనిస్తూ జాగ్రత్తగా బస్సుల నడిపాలన్నారు. సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి డ్రైవరు ప్రతిరోజూ బస్సు కండిషన్ చెక్ చేసుకోవాలన్నారు. గ్యారేజీ సిబ్బంది డ్రైవర్లకు పూర్తి కండిషన్ వున్న బస్సులను సర్వీసుకు ఇవ్వాలన్నారు. ఎయిర్ పోర్ట్ రిటైర్డ్ ఉద్యోగి ముక్కామల సుబ్బారావు హాజరై మాట్లాడారు.

విష్ణుభొట్లకు పూతబోయిన పరామర్శ

ప్రజాశక్తి కోడూరు

కోడూరు మండలం విశ్వనాథపల్లి గ్రామానికి చెందిన మాజీ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ విష్ణుభొట్ల సూర్యనారాయణ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో



చికిత్సలు పొందారు. తన స్వగ్రామమైన విశ్వనాథపల్లికి రావడంతో కోడూరు మండల మాజీ నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు పూతబోయిన సాయిబాబు శుక్రవారం సూర్యనారాయణ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యం పరిస్థితి గురించి తెలుసుకున్నారు.

ఆర్టీసీ అదనపు ఛార్జీలను తగ్గించాలని సిపిఎం ధర్నా

ప్రజాశక్తి-బంటుమిల్లి

బంటుమిల్లి మండలంలోని మంజులూరులో



ధర్నాలో పాల్గొన్న సిపిఎం నాయకులు

నూతనంగా టోల్‌గేట్ ఏర్పాటుచేయటంతో ఆర్టీసీ అదనంగా రూ.10 చొప్పున ఛార్జీలు పెంచటాన్ని నిరశిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. టోల్ ప్లాజా ఏర్పాటుచేసిన ద్వారా ఆర్టీసీ విధించిన రూ.10 తగ్గించాలనీ, పేదలపై భారాన్ని ఆపేయాలని కోరుతూ బంటుమిల్లి బస్టాండ్ ఎదుట ధర్నా నిర్వహించారు.అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్దకు వెళ్లి వినతిపత్రాన్ని తహశీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు ధనశ్రీ, మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు గౌరిశెట్టి నాగేశ్వరరావు, లంకదాసుల అజయ్ ఘోష్, పొదిలి వెంకన్న, బొడ్డు నాగరాజు, నాగిశెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గుణదల ఉత్సవాలకు సమన్వయంతో పని చేయాలి

సమీక్షా సమావేశంలో సబ్ కలెక్టర్ అతిధిసింగ్

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: వచ్చే నెల 9, 10, 11 తేదీలలో జరగనున్న గుణదల మేరిమాత మహోత్సవాలను వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సబ్ కలెక్టర్ అతిధి సింగ్ సూచించారు. గుణదల మేరిమాత తిరునాళ్ల మహోత్సవాల సందర్భంగా శుక్రవారం గుణదల మేరిమాత పుణ్యక్షేత్రం వద్ద వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సబ్ కలెక్టర్ అతిధి సింగ్ మాట్లాడుతూ త్రాగునీరు, శానిటేషన్, ఇంజనీరింగ్, వైద్య పోలీసు, విఎంసి, విద్యుత్, రెవిన్యూ తదితర శాఖల అధికారులు తిరునాళ్ల కమిటీ సభ్యులతో కలసి సమన్వయంతో పనిచేయాలన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. విజయవాడ సెంట్రల్ ఏసీసీ ఖాదర్ భాషా మాట్లాడుతూ మూడురోజుల పాటు జరిగే మేరిమాత ఉత్సవాల రద్దీ దృష్ట్యా ఎక్కడెక్కడ బారికేడ్లు ఏర్పాటుచేయాలో ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. మొబైల్ టాయిలెట్లు కూడా ఏర్పాటు చేయాలని విఎంసి అధికారులను కోరారు. విజయవాడ కతోలిక పీఠం మోన్సిగ్నోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్ , పుణ్యక్షేత్రం రెక్టర్ ఫాదర్ యేలేటి విలియం జయరాజు మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు 10 లక్షల మంది యాత్రికులు రానున్నారని తెలిపారు. అందుకు అనుగుణంగా గుణదల పుణ్యక్షేత్రం కొండపైన, బిషప్ గ్రాసి హైస్కూల్ గ్రౌండ్ తదితర చోట్ల ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్‌రాజు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ కొలకాని మరియన్న, ఫాదర్ పసల తోమస్, తదితర గురువులు, తూర్పు ఎంఆర్‌శో యం. వెంకట్రామయ్య, మాచవరం సిఐ గుణరాము, ఉత్సవాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ అతిధిసింగ్



నగరాభివృద్ధికి అధిక ప్రాధాన్యత : మేయర్

ప్రజాశక్తి-విజయవాడ: నగరాభివృద్ధికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. 15వ డివిజన్ సాయిరాం కట్ పీసెస్ రోడ్డు వద్ద రూ. 69 లక్షల ప్రభుత్వ నిధులతో నిర్మించబోయే అవుట్ ఫాల్ డ్రైన్స్ మీద గ్రిల్స్ నిర్మాణ పనులకు డిప్యూటీ మేయర్ బెల్లందుర్గ, వైసిపి తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్‌తో కలిసి మేయర్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ...విజయవాడ నగరంలోని మూడు సర్కిల్స్‌లో వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. దీనిలో భాగంగా తూర్పు నియోజకవర్గంలో కూడా ఆయా డివిజన్లలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ డివిజన్‌లో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పనులను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అవినాష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ డివిజన్ లో దాదాపు రూ. 10కోట్ల నిధులతో అభివద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చెల్లారావు పాల్గొన్నారు.


నిరాశ్రయుల వసతి గృహం నిర్వహణకు

దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-విజయవాడ: వన్‌టౌన్ సితార సెంటర్ సొరంగం దగ్గర ఉన్న నిరాశ్రయుల వసతి గృహాన్ని నిర్వహించడానికి వివిధ సంస్థల నుంచి దరఖాస్తులను కోరుతున్నట్లు నగరపాలక సంస్థ ప్రాజెక్టు ఆఫీసర్ (యుసిడి) కె శకుంతల తెలిపారు. ఈ మేరకు వారు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దరఖాస్తులు పంపించ దలిచిన వారు వచ్చే నెల ఆరో తేదీ సాయంత్రం 5 గంటల్లోపు విఎంసిలోని యుసిడి విభాగం వారికి అందజేయాలని కోరారు. సితార సెంటర్ సొరంగం దగ్గర నుంచి నిరాశ్రయుల వసతి గృహాన్ని నిర్వహించడానికి అనుభవం కల్గిన రిజిస్టర్ చేయబడిన ఎన్‌జిఒలు, సిఎస్‌ఒలు, నిరాశ్రయుల సమిష్టి సంఘాలు, స్వయం సహాయక సంఘాలు, స్వయం సహాయక సంఘాల సమాఖ్యలు, ఉమెన్ అండ్ యూత్ కమ్యూనిటీ బెస్ట్ గ్రూప్‌లు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్‌లు , పబ్లిక్, ప్రయివేటు సెక్టార్ కంపెనీలు, అసోసియేషన్‌ల నుంచి రాష్ట్ర ప్రభుత్వ ఎంఎయుడి డిపార్టుమెంట్ నుంచి జారీ చేసిన జీఓ ప్రకారం దరఖాస్తులను కోరుతున్నట్లు పిఒ తెలిపారు.

అర్జీల పరిష్కారానికి చర్యలు : విష్ణు

ప్రజాశక్తి-విజయవాడ : ప్రజల వద్ద నుంచి వచ్చిన అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అధికారులను ఆదేశించారు. 23వ డివిజన్ 93 వ వార్డు సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల వద్ద నుంచి స్వీకరించిన అర్జీల పరిష్కారానికి యాక్షన్ టేకెన్ రిపోర్టును సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని తెలిపారు. మెరుగైన పాలనకు ఈ విధానం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా స్థానికుల నుంచి గ్రీవెన్స్ స్వీకరించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజు, డివిజన్ ఇంచార్జి ఆత్మకూరు సుబ్బారావు , డివిజన్ కో ఆర్డినేటర్ ఒగ్గు విక్కీ పాల్గొన్నారు.



విజయవాడలో 'రైటర్ పద్మభూషణ్' సందడి

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: రైటర్ పద్మభూషణ్ మూవీ టీం విజయవాడలో సందడి చేసింది. ఫిబ్రవరి 3న ఈ సినిమా రిలీజ్ కాబోతున్న నేపథ్యంలో మూవీ ప్రమోషన్‌లో భాగంగా నగరానికి వచ్చిన చిత్ర యూనిట్ విజయవాడలోని ఓ హోటల్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. సమావేశంలో హీరో సుహాస్ మాట్లాడుతూ రైటర్ పద్మభూషణ్ చిత్రం కుటుంబ సమేతంగా చూడదగినదని, ఈ చిత్రంలో ఫన్, ఫ్యామిలీ, సెంటిమెంట్, కామెడీ ఇలా అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయని చెప్పారు. ఈ చిత్రం మొత్తం విజయవాడలోనే షూట్ చేసినట్లు తెలిపారు. హిట్ 2 మూవీలో విలన్‌గా చేసిన తనకు మంచి మంచి అవకాశాలు వస్తున్నాయని చెప్పుకొచ్చారు. ఈ చిత్రంలో నటించిన హీరోయిన్స్ కూడా విజయవాడ వాసులేనని తెలిపారు. ఇప్పటికే ఈ చిత్రంలో పాటలు అందర్నీ అల్లరిస్తున్నాయని అన్నారు. హీరోయిన్ టీనా శిల్ప రాజ్ మాట్లాడుతూ రైటర్ పద్మభూషణం సినిమాలో



నటించడం చాలా సంతోషంగా ఉందన్నారు. డైరెక్టర్ శరత్ చంద్ర మాట్లాడుతూ తాను విజయవాడలోనే పుట్టానని, హీరో సుహాస్ కూడా విజయవాడ వాసి కాబట్టి ఈ చిత్రాన్ని విజయవాడలో తీశామని చెప్పారు. కుటుంబ సమేతంగా ఈ చిత్రాన్ని అందరూ చూడాలని కోరారు.



ఎఎన్‌యులో 'కంగెన్ మెడికల్ డివైస్' ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ : ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో శుక్రవారం కంగెన్ మెడికల్ డివైస్ ఆవిష్కరణ జరిగింది. వర్సిటీ విద్యార్థులకు మంచి విద్యతోపాటు మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలనే సదుద్దేశంతో ప్రొఫెసర్ రాజశేఖర్ పట్టేటి చేతుల మీదుగా దీనిని ఆవిష్కరించినట్లు నిర్వాహకులు తెలిపారు. నేటి పరిస్థితుల్లో గాలి ఆహారం, నీరు కాలుష్యమయం అవుతున్నాయని, దీంతో తమ విద్యార్థులు ఉన్నతమైన చదువుతోపాటు మంచి ఆరోగ్యాన్ని కూడా కలిగి ఉండాలనే ఉద్దేశంతో ఓ మంచి ఆలోచనకు పునాది వేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే అనేక పర్యాయాలు డెమోలు చూసిన తర్వాత ఎంతో అధ్యయనం చేసి కంగన్ వాటర్‌ను ఆవిష్కరించినట్లు తెలిపారు. పవర్ కంగెన్ టీమ్ సభ్యులైన వీరంకి శ్రీనివాసరావు, వైవి.సాయిరాం, ఆర్ల సూర్యచంద్ర రావు ద్వారా విషయం తెలుసుకొని దీనిని ప్రవేశపెట్టినట్లు తెలిపారు.

10 నుంచి షార్ట్ ఫిలిం పోటీలు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: మధు ఫిలిం స్టూడియోస్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహణలో ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ మరియు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ సహకారంతో ఫిబ్రవరి 10, 11, 12 తేదీలలో మంగళగిరిలోని హ్యాపీ రిసార్ట్స్ రిక్రియేషన్‌లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని ఔత్సాహిక లఘు చిత్ర నిర్మాతలకు షార్ట్ ఫిలిం కాంటెస్టును నిర్వహిస్తున్నట్లు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు అంబటి మధుమోహన్‌కృష్ణ తెలిపారు. శుక్రవారం ఎంజీరోడ్డులోని ఓ హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి యువత ఎంతో టాలెంట్‌ను ఉపయోగించి ప్రతిభా పాటవాల వేదికగా లఘు చిత్రాలను నిర్మిస్తున్నారని, ఇటువంటి వారి ప్రతిభ వెలికితీసేందుకు షార్ట్ ఫిలిం కాంటెస్ట్ ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రథమ బహుమతిగా రూ.50 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.30 వేలు, తృతీయ బహుమతిగా రూ.20 వేలు, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ కెమేరామెన్, ఉత్తమ సంగీత దర్శకుడు, ఉత్తమ నటుడు, ఉత్తమ నటులకు ఒక్కొక్కరికీ రూ.5 వేలు ప్రోత్సాహక నగదు బహుమతులు ఇస్తున్నట్లు తెలిపారు. షార్ట్ ఫిలిం కాంటెస్ట్‌లో పాల్గొనేవారు ఎంట్రీ ఫీజు రూ.500 చెల్లించి ఫిబ్రవరి ఐదో తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. షార్ట్ ఫిలిం నిడివి పది నిమిషాలకు మించకూడదన్నారు. అనంతరం షార్ట్ ఫిలిం కాంటెస్ట్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. వివరాలకు 9848295555, 9291193333 నెంబర్లను సంప్రదించాలని, షార్ట్ ఫిలిమ్‌లను మధు ఫిలిం స్టూడియోస్ లిమిటెడ్ ఎట్‌ది రేట్ ఆఫ్ జి మెయిల్.డాట్‌కామ్‌కు పంపించాలని నిర్మాతలు సూచించారు. ఈ సమావేశంలో బిగ్‌బాస్ కంటెస్ట్ సాల్మన్ షానీ, కమిటీ సభ్యులు హెచ్.వి.ఆర్.ఎస్.ప్రసాద్, దొంతాల ప్రకాష్, నందివాడ నాని, కిరణ్ నందివాడ, దిలీప్‌రాజా తదితరులు పాల్గొన్నారు.



జిఓ 145 రద్దు పట్ల క్రెడాయ్ హర్షం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

ప్రైవేట్ లే అవుట్లలో ఐదు శాతం ప్రభుత్వానికి కేటాయించాలంటూ ఇచ్చిన నెంబర్ 145 రద్దు చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు క్రెడాయ్ విజయవాడ చాప్టర్ అధ్యక్షుడు కే రాజేంద్ర తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిఓ నెం. 145ను రద్దు చేయడం పట్ల నిర్మాణ రంగంలోని వారు, మరీ ముఖ్యంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే ఎన్నో సమస్యలతో అతలాకుతలం అవుతున్న రియల్ ఎస్టేట్ రంగానికి ఈచర్య ఎంతో ఊతమిస్తుందని చెప్పారు. ఈ ఉత్తర్వులు తక్షణం అమలులోకి వస్తాయని కూడా ఆ జిఓలో పేర్కొన్నట్లు ఆయన వివరించారు. నిర్మాణ రంగం అభివద్ధితో రాష్ట్రం కూడా ముందడుగు వేస్తుందని, ముందు ముందు నిర్మాణ రంగానికి చెందిన బిల్డర్లు, రియల్ ఎస్టేట్ వారు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలపై కూడా ప్రభుత్వం సానుకూల దష్టితో స్పందించి పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికి, మునిసిపల్ పరిపాలన శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్, ముఖ్య ప్రిన్సిపాల్ కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, డిటిసిపి ఆర్.జె.విద్యుల్లతకు క్రెడాయి క్రెడి ఆంధ్రప్రదేశ్ చాప్టర్ చైర్మన్ ఎస్ వెంకట్రామయ్య, ప్రెసిడెంట్ బి.రాజ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కేఎస్‌సి బోస్, విజయవాడ చాప్టర్ తరపున కె.రాజేంద్ర కతజ్ఞతలు తెలిపారు.

వెలంపల్లి పర్యటన

ప్రజాశక్తి-వన్‌టౌన్: స్థానిక 52వ డివిజన్‌లోని 115వ సచివాలయం పరిధిలో 176వ రోజు శుక్రవారం ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు పర్యటించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ తమ దష్టికి వచ్చిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నామని చెప్పారు. చిత్తశుద్ధి లేని యాత్రలు ఎన్ని చేసిన లాభం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, 52వ డివిజన్ వైసిపి ఇన్‌ఛార్జి తంగెళ్ల రాము, శ్రీనన్నదళం అధ్యక్షులు పోతిన వరప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.